



# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 20-12-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 87 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## 'భారత్ ఎందుకు' అనుకున్నవారే ఇప్పుడు..

### దేశంపై ప్రపంచ ధృక్కోణం మారింది

### అసోచామ్ ఫౌండేషన్ వీక్‌లో ప్రధాని మోదీ



దిల్లీ: తయారీ, పన్ను చెల్లింపులు, కార్మిక రంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక సంస్కరణలతో భారత్‌పై ప్రపంచ దృక్కోణం మారిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఒకప్పుడు 'భారత్ ఎందుకు' అనుకున్న పెట్టుబడిదారులే.. ఇప్పుడు 'భారత్ ఎందుకు కాకూడదు' అనే స్థాయికి దేశం ఎదిగిందని కొనియాడారు. మహమ్మారి క్లిష్ట పరిస్థితుల్లోనూ భారత్‌కు రికార్డు స్థాయిలో విదేశీ పెట్టుబడులు రావడమే ఇందుకు నిదర్శనమన్నారు. సంస్కరణలతో అంతర్జాతీయ పెట్టుబడులకు భారత్ కేంద్రంగా మారుతోందని ఆయన అన్నారు. అసోచామ్ ఫౌండేషన్ వీక్ 2020 కార్యక్రమంలో మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని కీలక ప్రసంగం చేశారు.

'గతంలో అధిక పన్నురేట్లు, కఠినమైన నిబంధనలు, కార్మిక చట్టాలతో భారత్‌లో పెట్టుబడులు ఎందుకు? అని పెట్టుబడిదారులు అనుకునేవారు. కానీ ఇప్పుడు కార్పొరేట్ పన్నులను గణనీయంగా తగ్గించడంతో భారత్‌లో ఎందుకు పెట్టుబడులు పెట్టకూడదు? అనుకుంటున్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో విదేశీ పెట్టుబడిదారులకు ఎర్రతివాచీ పరుస్తున్నాం.

సరికొత్త ఆర్థిక వాతావరణం, స్టార్టప్‌లలో గణనీయమైన పెరుగుదల, ప్రయివేటు రంగంలో విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడంతో ఇప్పుడు భారత్‌పై ప్రపంచ వ్యాప్తంగా విశ్వాసం పెరిగింది' అని మోదీ చెప్పుకొచ్చారు. సంస్కరణలతో నవ భారత్.. ఆత్మనిర్భర్ భారత్‌గా ఎదుగుతోందని అన్నారు.

ఆత్మనిర్భర్ భారత్ కోసం ప్రభుత్వం తయారీ రంగంపై దృష్టిపెట్టిందని, ఈ రంగానికి ఊతమిచ్చేలా అనేక ప్రోత్సాహకాలు కల్పిస్తోందని మోదీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం నమ్మకంగా ఉందని, అందుకే మహమ్మారి సమయంలోనూ దేశంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు గణనీయంగా పెరిగాయని అన్నారు.

**మరో పారిశ్రామిక విప్లవం**

ప్రపంచం మరో పారిశ్రామిక విప్లవం దిశగా కదులుతోందని, అందువల్ల ఇప్పటినుంచే మనం ప్రణాళికలు రూపొందించుకొని, లక్ష్య సాధనకు చర్యలు

తరువాయి 2లో..

## పొంచి ఉన్న సైబర్ యుద్ధం

### కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్



దిల్లీ: స్వదేశీ పరిజ్ఞానంతో రక్షణరంగంలో ఎన్నో ఆవిష్కరణలు చేస్తున్నామని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. రఫేల్ రాకతో వాయుసేనలో ఆత్మవిశ్వాసం మరింత పెరిగిందని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌కు రాజ్‌నాథ్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శిక్షణ పూర్తి చేసుకున్న క్యాడెట్లు ఈ పరేడ్‌లో పాల్గొన్నారు. దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీని సందర్శించిన కేంద్ర మంత్రి .. శిక్షణ పూర్తి చేసిన క్యాడెట్లు నిర్వహించిన పరేడ్‌లో పాల్గొన్నారు. అకాడమీకి చేరుకున్న కేంద్రమంత్రికి వాయుసేన ఘన స్వాగతం పలికింది. వారి నుంచి గౌరవ వందనం స్వీకరించిన రాజ్‌నాథ్‌సింగ్ .. పాసింగ్ ఔట్ పరేడ్‌లో పాల్గొన్న వారి ప్రదర్శన అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా

తరువాయి 2లో..



## క్రీడలతో మానసికోల్లాసం

### 'వైఎస్సార్ క్రికెట్ కప్' కార్యక్రమంలో ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం: ఎన్ని కష్టాలు ఎదురైనా అనుకున్న లక్ష్యాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాధించారని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అన్నారు. ఈ నెల 21న సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో భాగంగా శనివారం పోర్ట్ స్టేడియంలో 'వైఎస్సార్ క్రికెట్ కప్' షెడ్యూల్, థీమ్ సాంగ్, జెర్సీని విడుదల చేశారు. ఆయనతో పాటు మంత్రి అవంతి శ్రీనివాస్, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ సాయిరెడ్డి మాట్లాడుతూ క్రీడలతో మానసి కోల్లాసం పెరుగుతుందన్నారు. యువతను అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో మంచి

తరువాయి 8లో..



## సమస్య పరిష్కారానికి రంగంలోకి ప్రభుత్వం



- మంత్రి మేకపాటి వీడియో కాన్ఫరెన్స్
- యాజమాన్యం ముందు ప్రభుత్వం ప్రతిపాదనలు
- 'దివీస్' యాజమాన్యంతో మంత్రి గౌతమ్‌రెడ్డి భేటీ

అమరావతి: ప్రజల అభ్యంతరాలు, సందేహాల నివృత్తి జరిగే వరకూ 'దివీస్' ఒక్క ఇటుక కూడా కదపకూడదని పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి స్పష్టం చేశారు. రైతులు, మత్స్యకారులు, స్థానికుల ఆందోళనకు గల కారణాలపై 'దివీస్' యాజమాన్యంతో ఆయన చర్చించారు. తూర్పుగోదావరి జిల్లా తొండంగి మండలం దానవాయి

తరువాయి 2లో..

## వారితో పొత్తు పెట్టుకోం

### రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

కర్నూలు: భవిష్యత్తులో వైకాపా, తెదేపాతో భాజపా పొత్తు పెట్టుకోదని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు పేర్కొన్నారు. కర్నూలు నగరంలోని ఓ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 50 ఏళ్లుగా రాయలసీమకు అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. అధికార పార్టీ, ప్రతిపక్షం రాయలసీమలోని ప్రాజెక్టులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పోలవరం నిధుల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఏ విధంగా ఒత్తిడి చేస్తుందో.. అలాగే రాయలసీమ ప్రాజెక్టుల విషయంలో ప్రణాళిక విడుదల

తరువాయి 2లో..

## సంక్రాంతికి 3607 ప్రత్యేక బస్సులు

విజయవాడ: సంక్రాంతి పండుగ సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీ 3607 ప్రత్యేక బస్సులు నడపనుంది. ఈ సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) కేఎస్ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ 2021 జనవరి 8వ తేదీ నుంచి 13 వరకూ పొరుగు రాష్ట్రాలు, నగరాల నుంచి రాష్ట్రానికి ప?త్ర్యేక బస్సులు నడపనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలో ఇతర ప్రాంతాల నుంచి ఏపీకి 1251 బస్సులు నడుస్తాయని చెప్పారు. ఇక బెంగళూరు నుంచి 433, చెన్నై నుండి 133 బస్సులు అందుబాటులో ఉంటాయి. ఇక రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుండి విజయవాడకు 201, విశాఖకు 551 బస్సులు నడపుతారు.

అలాగే అంతర్గతంగా వివిధ జిల్లాల మధ్య 1038 ప్రత్యేక బస్సులు తిరుగుతాయి.

## అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా వసతి సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

### రాష్ట్ర పర్యాటకల్ల శాఖా మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : పర్యాటకరంగంలో భారీ పెట్టుబడులను ఆహ్వానించేలా , అందుకు తగిన సంస్థలను ప్రోత్సాహించేలా నూతన పర్యాటక పాలసీని రూపొందించినట్లు రాష్ట్ర పర్యాటకల్ల శాఖా మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం నాడు స్థానిక సర్క్యూట్ హౌస్ లో ఆయన "ఆంధ్రప్రదేశ్ పర్యాటక పాలసీ 2020- 2025 " ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సహజవనరులు ఉన్నరాష్ట్రమని, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం,రివర్ టూరిజం, అడ్వెంచర్ టూరిజం,రిక్రియేషన్ టూరిజం లను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా వసతి, సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. 5 స్టార్, 7 స్టార్ హోటల్ లు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని, ఈ హోటల్ లు నెలకొల్పడానికి అవసరమైన భూమి, ఇతర సదుపాయాలను ప్రోత్సాహకాలను ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. మెగా టూరిజం ప్రాజెక్టులకు లీజు కాలాన్ని 66 ఏళ్ల నుంచి 99 ఏళ్లకు పెంచామని తెలిపారు. లీజు తీసుకోవడానికి ఆస్తి విలువపై 2 శాతం ఉన్న స్టాంప్ డ్యూటీని 1 శాతానికి తగ్గించామని తెలిపారు.

స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్ పి వి) ద్వారా పెట్టుబడులకు పారదర్శకంగా, అవినీతికి తావు లేకుండా అనుమతులిస్తామని తెలిపారు. అనుమతులు కనిష్టంగా 30 రోజులు, గరిష్టంగా 90రోజులలో ఇస్తామని తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించేలా నిబంధనలను సరళీకరిస్తున్నామని తెలిపారు. ఇతరరాష్ట్రాల పెట్టుబడిదారులకు అవగాహన కల్పించేందుకు చెన్నై, ముంబాయి లాంటి నగరాలలో రోడ్ షోలు నిర్వహిస్తామని తెలిపారు. అధికారులు , నిపుణులతో చర్చించి పాలసీని మెరుగు పరచామని తెలిపారు.

కోవిడ్ పరిస్థితుల అనంతరం పర్యాటకరంగాన్ని పునరుద్దరించేందుకు రూ. 200 కోట్లతో ""రీస్టార్ట్ ప్యాకేజీ" ని ఇస్తున్నామని తెలిపారు. చిన్న హోటళ్లు, రెస్టారెంట్లు తీసుకునే బ్యాంకు రుణాలపై 4.5 శాతం వడ్డీని ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. టూర్ ఆపరేటర్లు, హోటళ్లు,రెస్టారెంట్లు నిర్వాహకులు ఈ ప్యాకేజీ ద్వారా లబ్దిపొందుతారని తెలిపారు.

రాష్ట్రంలో రాయలసీమ , కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర, , గోదావరి సర్క్యూట్ లను ప్రత్యేకంగా అభివృద్ధి పరుస్తామని తెలిపారు. ఇతర రాష్ట్రాల పర్యాటకులను ఆకర్షిస్తామని తెలిపారు. రాబోయే 2 నెలలలో

తరువాయి 2లో..




# డిజైనర్ నవీన్ చేసిన సేవలు చిరస్మరణీయం

**- నవీన్ సంస్మరణ సభలో కళాకారుల నివాళి**



విశాఖపట్నం : ప్రఖ్యాత డిటిపి డిజైనర్, కళారంగ ప్రోత్సాహకులు పట్నాల నవీన్ కుమార్ మరణం బాధాకరం అని పలువురు కళా సంస్థల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. అక్కినేని కళాసాగర్ ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన డిజైనర్ నవీన్ కుమార్ సంస్మరణ సభ శనివారం ఉదయం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగసాయి నాటక సంఘం వ్యవస్థాపకులు బాదంగీర్ సాయి మాట్లాడుతూ సంగీతం, సాహిత్యం, నృత్యం, చిత్రలేఖనం వంటి అనేక సాంస్కృతిక ప్రదర్శనలకు తనదైన శైలిలో రూపకల్పన చేసి కొత్త ఒరవడి సృష్టించిన గొప్ప డిటిపి డిజైనర్ నవీన్ సేవలు అందరి హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు. ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ కంప్యూటర్ డిజైనింగ్‌లో కళాకారుల పక్షాన నిలిచేవిధంగా బ్రోచర్లను, ఆహ్వాన పత్రికల రూపకల్పన చేయడంలో నవీన్ ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. అక్కినేని కళా సాగర్ వ్యవస్థాపకులు వి.కనకరాజు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో వివిధ కళా సంస్థల ప్రతినిధులు మేడా మస్తాన్ రెడ్డి, పరవస్తు సూరి, నటి హేమ, జగత్‌రావు, మహమ్మద్ షకీల్, నవరస మూర్తి, మహంతి ఆదినారాయణ, నవీన్ తల్లి పి.రత్నమాల, సహోదరి జ్యోత్స్న తదితరులు హాజరై నవీన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

# శాశ్వత లోక్ అదాలత్ సేవలు వినియోగించుకోవాలి

శ్రీకాకుళం : : శాశ్వత లోక్ అదాలత్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని శాశ్వత లోక్ అదాలత్ ఇన్ ఛార్జ్ న్యాయమూర్తి మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి.రామకృష్ణ అన్నారు. శాశ్వత లోక్ అదాలత్ కోర్టులో ప్రజోపయోగ అంశాలకు సంబంధించిన వ్యాజ్యాలు పరిష్కరించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజోపయోగ సంబంధిత అంశాలైన బ్యాంకింగు, మునిసిపాల్ తదితర విభాగల అధికారులతో శనివారం శాశ్వత లోక్ అదాలత్ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రజోపయోగ సేవల వ్యాజ్యాల పరిష్కారానికి శాశ్వత లోక్ అదాలత్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగా బ్యాంకింగు, ఆర్థిక సంస్థలు, పోస్టల్, టెలీగ్రాఫి, నీరు, విద్యుత్, పారిశుధ్యం, ఆసుపత్రుల సేవలు, బీమా సేవలు, జాతీయ ఉపాధి హామీ పథకం, విద్యా సంస్థలు, రియల్ ఎస్టేట్ తదితర రంగాలకు చెందిన వ్యాజ్యాలను పరిష్కరించుకునే అవకాశం ఉందని ఆయన వివరించారు.

దేశంలోనే ప్రప్రథమంగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో 2006 సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. కోటి రూపాయల ఆస్తుల విలువ గల అంశాల వరకు శాశ్వత లోక్ అదాలత్ లో పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవచ్చని రామకృష్ణ తెలిపారు.

చట్ట ప్రకారం రాజీ చేయదగ్గ సేవలను శాశ్వత లోక్ అదాలత్ లో పరిష్కారం చేయవచ్చని ఆయన చెప్పారు. శాశ్వత లోక్ అదాలత్ లో ఫారం -3 లో పిర్యాధులను సమర్పిం చాలని ఆయన పేర్కొన్నారు. వ్యాజ్యం పరిష్కారం సమయంలో ఇరు పార్టీలు విధిగా హాజరు కావాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో శాశ్వత లోక్ అదాలత్ సభ్యులు సగ్గు మధు రెడ్డి, రమేష్ చంద్ర సాహూ, ఎం.సి.హెచ్.అప్పల నాయుడు, జి.అప్పలనాయుడు, పి.చంద్రపతి రావు, పి.పాపారావు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రమైన జిల్లా అవతరించాలి



శ్రీకాకుళం : పరిశుభ్రమైన జిల్లా అవతరించాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ పిలుపునిచ్చారు. మనం - మన పరిశుభ్రతలో భాగంగా వ్యర్థాలపై వ్యతిరేక పోరాటంపై జిల్లా పరిషత్ వద్ద శనివారం పాలకొండ శాసన సభ్యులు విశ్వాసరాయి కళావతితో కలసి జిల్లా కలెక్టర్ ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ నివాస్ మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీ నుండి 21వ తేదీ వరకు కార్యక్రమం అమలు జరుగుతుందన్నారు. జిల్లాను బహిరంగ మలవిసర్జన రహిత (ఓడిఎఫ్ ఫ్రీ) జిల్లాగా ప్రకటించడం జరిగిందని అన్నారు. అయినప్పటికీ అనేక చోట్ల బహిరంగ మలవిసర్జన చేస్తున్నారని పేర్కొన్నారు. మలవిసర్జన సామాజిక దురాచారమని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో మెలగాలని, ప్రతి గ్రామం పరిశుభ్రమైన గ్రామంగా ఫరిడవిల్లాలని కోరారు. ప్రజలు సహాయ సహకారాలు అందించి స్వచ్ఛ శ్రీకాకుళం జిల్లాను ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన గ్రామాలలో కరోనా వంటి వైరస్ లతో సహా అన్ని రకాల వ్యాధులను పారద్రోలగలమని అన్నారు. ప్రతి వాలంటీరు స్థాయిలో మలవిసర్జన జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగిందని అన్నారు. రెండు వందల ఇళ్ళకు ఒక గ్రామ సచివాలయ సిబ్బందిని పర్యవేక్షణకు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. మంచి ప్రణాళికలతో అమలు చేస్తున్నామని, మూడు నెలల్లో ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేసారు. వ్యర్థాలపై వ్యతిరేక పోరాటంను మొదటి దశలో 76 పంచాయతీలలో చేపట్టామని అన్నారు. రెండవ దశలో 353 పంచాయతీలలో అమలు చేస్తున్నామని చెప్పారు. దీనిని సమర్థవంతంగా అమలు చేయుటకు ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి ఉందని నిర్ధారించుకోవాలని అన్నారు. కుటుంబ సభ్యులందరూ మరుగుదొడ్డిని ఉపయోగించేలా చైతన్య పరచాలన్నారు. స్నానానికి ఉపయోగించే నీరు, పాత్రలు శుభ్రపరచడం, బట్టలు ఉతకడం వంటి వ్యర్థ జలాలను మురుగు నీటి పారుదల వ్యవస్థ ద్వారా లేదా ఇంకుడు గుంటలకు మళ్ళించడం ద్వారా మురుగునీరు రోడ్ల పై ప్రవహించకుండా చూడాలని ఆయన కోరారు. గ్రామంలో అన్ని విద్యా సంస్థలు, ఇతర సంస్థలు మరుగుదొడ్లు కలిగి ఉండి వాటిని విధిగా ఉపయోగించాలని పేర్కొన్నారు. శాసన సభ్యులు విశ్వాసరాయి కళావతి మాట్లాడుతూ ప్రజలలో చైతన్యం రావాలని అన్నారు.

ఓడిఎఫ్, తడి చెత్త - పొడి చెత్త, కాలువలు నిర్వహణ, తాగునీరు కల్పన ప్రధానమైనదని అన్నారు. సచివాలయ సిబ్బంది ఉదయాన్నే గ్రామంలో సందర్శించడం అవసరమని అన్నారు. ఆహారం భుజించే ముందు, మలవిసర్జన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవడం అలవాటు చేయాలని ఆమె అన్నారు. గ్రామంలోని అన్ని గృహాలకు సురక్షిత త్రాగునీటి సరఫరా లభ్యత ఉండేలా చూడాలని కోరారు. ఇంటింటికి వెళ్ళి చెత్త సేకరణ, రవాణా, ఘన వ్యర్థ పదార్థాలను వేరుచేయడం, రీసైక్లింగ్, వర్మి కంపోస్ట్ ప్రాసెసింగ్ మొదలైనవి జరగాలని ఆమె అన్నారు. జిల్లాను ఆదర్శవంతంగా నిలబెట్టాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అర్డబ్ల్యూఎస్ ఎస్ఇ టి.శ్రీనివాసరావు, డిఆర్డీఏ పిడి బి.శాంతి శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జెండా ఆవిష్కరణ చేసిన గోమంగి మండల సాధన సమితి








పాడేరు : గొమంగి కేంద్రంగా మండలం ప్రకటించాలని ఏర్పాటు చేసి న సదస్సుకు ముఖ్య అతిథులుగా గౌరవనీయులు శ్రీ డాక్టర్ సత్యపాల్ గారు ప్రొఫెసర్ ఆంధ్ర యూనివర్సిటీ విచ్చేశారు. సభ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా గోమంగి మండల సాధన సమితి అధ్యక్షులు కూడా బొంజు బాబు వ్యవహరించారు. సభ ప్రారంభానికి ముందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ప్రొఫెసర్ సత్యంపల్ల పూలమాలవేసి నివాళు అర్పించారు.

స్వతంత్ర పోరాట సమరయోధులు పాంగి కుష్ణు, ప్రొఫెసర్ సత్యపాల్ గారు. గోమంగి మండల సాధన సమితి అధ్యక్షులు చల్లంగి ఉమామహేశ్వర రావు గారి చేతుల మీదుగా గొమంగి మండల సాధన సమితీ జెండా ఆవిష్కరించడం జరిగింది.

అనంతరం సదస్సును ఉద్దేశించి గౌరవ సత్యపాల్ గారు మాట్లాడుతూ.... గొమంగి మండల సాధన సమితి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రావడం నా బాధ్యతగా భావిస్తున్నానని ఈ మధ్య కాలంలో గోమంగి మండల సాధనకై జరుగుతున్న పోరాటాలను చూస్తున్నానని అదేవిధంగా ఇదే డిమాండ్ మీద గత 20 ఏళ్లుగా ఉద్యమం జరుగుతున్న విషయం నా దృష్టిలో ఉందని ఈ ప్రాంతాన్ని మండలం చేసినట్లయితే ఎక్కువమంది ప్రజలకు అన్ని రకాల అవసరాలు తీరే విధంగా ఉంటుందని అనడానికి 23 పంచాయతీల మ్యాప్ (భౌగోళిక మండల చిత్ర పటం )

నిదర్శనంగా ఉందని అంతకుమించి పెద్ద బలమైన కారణాలు అవసరం లేదని అన్నారు. అలాగే ఆదివాసుల హక్కులు చట్టాలు తొలగించబడుతుందని రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ విశిష్టతను ప్రతి ఒక్కరూ అవగాహన పరచుకొని ఆదివాసుల మనుగడ కోసం పోరాటం చేసిన జైపాల్ ముండా, కొమరం భీం బిర్సాముండా అల్లూరి సీతారామరాజు గంటందొర మల్లుదొర వంటి వీరుల త్యాగాలు

వృధా కానివ్వకుండా వారి ఆశయాల కొనసాగింపుకు పనిచేయాలని పిలుపునిస్తూ గొమంగి ని మండలం గా ప్రకటించ లని నేను కూడా మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నానని అన్నారు. అనంతరం గోమంగి మండల సాధన సమితిఅధ్యక్షులుఉమామహేశ్వరరావు అధ్యక్షులు కూడా బొంజు బాబు గారుకూడా రాధాకృష్ణ గారు పోయిబా పూర్ణయ్య గారు సాధన సమితి ఉపాధ్యక్షులు జీవన్ గారు మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న ఉద్యమ నేపథ్యం మండలం ఏర్పడితే చుట్టుపక్కల ఆదివాసి ప్రజలకు కలిగే ప్రయోజనాలు అభివృద్ధి తదితర అంశాల మీద మాట్లాడుతూ భవిష్యత్ పోరాటాలకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం అనంతరం శనివారం వారపు సంత వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ కార్యక్రమంలో.గొమంగి మండల సాధన సమితి అధ్యక్షులు సల్లంగి ఉమామహేశ్వరరావు గౌరవ అధ్యక్షులుకొంటసూర్యనారయణ గారుపాగి సింహాచలం గారు ఉపాధ్యక్షులు కుమ్మరి తిరుపతి రావు, కార్యదర్శి వర్గ సభ్యులు పోయిబ పూర్ణయ్య.బొండా అప్పలరాజు కూడా ప్రసాద్,జే. సునీల్, సలహాదారులు గంప రాయి చిరంజీవి కూడా కళ్యాణంఅధికార ప్రతినిధి కొమ్మ అనంత పద్మనాభం, కుంబిడి సత్యం లోచలి భగీరథబూడిదె చిట్టిబాబు. చింత కొండలరావు. ఆర్గనైజింగ్ కార్యదర్శి కొమ్మ బాలరాజు. వంచూరుబ మత్స్య కొండ బాబు గంప రాయి ధనుంజయ గొల్లూరి రాజేంద్ర ప్రసాద్, మహిళా విభాగం అధ్యక్షురాలుకొంట నవీన కోశాధికారులు బొర్రఅప్పన్న,కూడాకొండబాబుసోషల్ మీడియా ప్రతినిధులు శెట్టి రవి కుమార్ కుంబిడి వేణుగోపాల్ గంపరాయి రవివర్మ కూడా శివ కొంట రామారావు కొమ్మ చరణ్ తో పాటు 15 పంచాయితీల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా వసతి

## సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

ఈ నాలుగు ప్రాంతాలలో ఇన్ వెస్టర్స్ మీట్ లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పర్యాటకరంగంలో లక్షమందికి జీననోపాధి లభిస్తుందని తెలిపారు. బోట్ లను పర్యవేక్షించేందుకు 9 కమాండ్ కంట్రోలు రూములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇరిగేషన్, టూరిజం, పోలీసు,రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు వీటిలో ఉంటారని తెలిపారు.

ప్రస్తుతం అసంఘటితంగా ఉన్న టూర్ ఆపరేటర్లు, గైడ్ లకు వృత్తి పరమైన శిక్షణ ఇచ్చి ప్రొఫెషనలిజం ఉండేలా తీర్చి దిద్దుతామని తెలిపారు. "అతిథి దేవోభవ" సాంప్రదాయాన్ని పాటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు ఎం వి వి సత్యనారాయణ, శాసన సభ్యులు గొల్ల బాబురావు, తిప్పల నాగిరెడ్డి, పర్యాటక శాఖ ఆర్ డి రాంప్రసాద్, టి ఐ ఓ పూర్ణిమాదేవి పాల్గొన్నారు.

# 'భారత్ ఎందుకు' అనుకున్నవారే ఇప్పుడు..

చేపట్టాలని మోదీ పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. భారత్ స్వావలంభన సాధించేందుకు పారిశ్రామిక రంగం అన్ని ప్రయత్నాలు చేయాలన్నారు. ఉత్తమమైన కార్పొరేట్ పాలన, లాభాలను పంచుకునే విధానాలను పాటించాలని సూచించారు. అధ్యయనం- అభివృద్ధి(ఆర్అండ్‌డీ)లో ప్రయివేటు పెట్టుబడులు పెరగాలని కోరారు. 'అమెరికాలో ఆర్అండ్‌డీలో 70శాతం ప్రయివేటు పెట్టుబడులే ఉంటాయి. అదే భారత్‌లో ప్రభుత్వ పెట్టుబడులున్నాయి. ఆర్అండ్‌డీలో ప్రయివేటు రంగ పెట్టుబడులను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది' అని ప్రధాని అభిప్రాయపడ్డారు.

**రైతుల ప్రయోజనాల కోసమే సంస్కరణలు**

ఈ సందర్భంగా కొత్త సాగు చట్టాలను కూడా మోదీ ప్రస్తావించారు. ఆరు నెలల క్రితం వ్యవసాయ చట్టాల్లో ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు రైతులకు అనేక ప్రయోజనాలు కల్పిస్తున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. కొత్త చట్టాలతో రైతులు తమ పంటలను ఎక్కడైనా, ఎవరికైనా, ఎంత ధరకైనా అమ్ముకోవచ్చని మోదీ మరోసారి స్పష్టంచేశారు.

# పొంచి ఉన్న సైబర్ యుద్ధం

రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ.. భారత్ సంఘర్షణ కాదు శాంతిని కోరుకుంటోందని వ్యాఖ్యానించారు. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఉగ్రవాదుల ఏరివేతకు రక్షణ దళాలు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. జల, వాయు, భూమిపై యుద్ధమే కాకుండా సైబర్ యుద్ధం పొంచి ఉందన్న రాజ్‌నాథ్‌సింగ్ రాబోయే రోజుల్లో మరింత సన్నద్ధం కావాలని సూచించారు. కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డితో పాటు ఎయిర్ చీఫ్ మార్షల్ ఆర్‌కేఎస్ బదౌరియా తదితరులు పాల్గొన్నారు.

# వారితో పొత్తు పెట్టుకోం

చేయాలని సోము వీర్రాజు కోరారు. రూ.10 వేల కోట్ల నిధులతో రాయలసీమ ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో బంగారం దొరుకుతుంది కానీ ఇసుక దొరకడంలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుక చౌకగా లభించిందని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్ తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

# సమస్య పరిష్కారానికి రంగంలోకి ప్రభుత్వం

పంచాయతీ పరిధిలో నిర్మించే దివీస్ పరిశ్రమ స్థాపనకు వ్యతిరేకంగా రైతులు, స్థానిక ప్రజలు, మత్స్యకారులు ఆందోళనలు చేస్తున్నారు. దివీస్ ఫార్మా పరిశ్రమ చుట్టూ అలుముకున్న సున్నిత అంశాల పరిష్కారానికి ప్రభుత్వం రంగంలోకి దిగింది. దివీస్ పరిశ్రమ స్థాపిస్తే వచ్చే ఇబ్బందులను పరిగణలోకి తీసుకుంటూ ఆ యాజమాన్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశానుసారం పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాలుష్య నివారణకు చర్యలు, ఉద్యోగాల్లో స్థానికులకు పెద్దపీట, ఆందోళనకారులపై మోపిన కేసుల ఉపసంహరణ వంటి అనేక సున్నిత అంశాలలో ప్రజాక్షేమం కోసం ప్రతిపాదనలు చెబుతూ ప్రభుత్వం దివీస్‌తో శనివారం చర్చలు జరిపింది. వీడియో కాన్ఫరెన్స్ కు పరిశ్రమల శాఖ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం జవ్వాది, ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్ ప్రవీణ్ రెడ్డి, కలెక్టర్ మురళీధర్ రెడ్డి, ఎస్పీ అద్నాన్ నమీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎండీ వివేక్ యాదవ్, తూర్పుగోదావరి జిల్లా పీసీబీ, పరిశ్రమల జనరల్, జోనల్ మేనేజర్లు హాజరయ్యారు.

**దివీస్ యాజమాన్యం ముందుంచిన ప్రభుత్వ ప్రతిపాదనలు:**

దివీస్ పరిశ్రమకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసిన వారిపై తక్షణమే మోపిన కేసులన్నింటినీ ఉపసంహరించుకోవాలి కాలుష్యం విషయంలో మత్స్యకారుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని, వారితో సమావేశమై దివీస్ యాజమాన్యం చర్చలు జరపాలి. మత్స్యకారులకు అవగాహన కలిగించి, వారి స్పష్టమైన అంగీకారం వచ్చేలా సమస్యలను పరిష్కరించాలి. దివీస్ విడుదల చేసే కాలుష్యం వల్ల వాతావరణ సమస్య, స్థానిక మత్స్యకారుల ఆరోగ్యానికి హాని కలగని పటిష్ట చర్యలకు హామీ ఇవ్వాలి. ప్రత్యేక నిపుణుల పర్యవేక్షణలో జరిగే విధంగా పీసీబీ ఎండీకి మంత్రి ఆదేశాలు దివీస్ పరిశ్రమలో తప్పనిసరిగా స్థానికులకే 75 శాతం ఉద్యోగాలు ఇవ్వాలి సీఎస్ఆర్ నిధులతో పాటు సమాజహితం కోసం, స్థానిక ప్రజల క్షేమం కోసం చొరవ చూపి ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలి దివీస్ పరిశ్రమలో స్థానికులకు 75 శాతం ఉద్యోగాలందించడంలో ప్రభుత్వం తరపున 'నైపుణ్య' సహకారం, అవసరమైతే దివీస్ కు ప్రత్యేకంగా స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తాం

**ప్రభుత్వ ప్రతిపాదనలకు దివీస్ యాజమాన్యం సానుకూలం..**

ప్రభుత్వం ప్రతిపాదించిన అంశాలకు సానుకూలమని దివీస్ పరిశ్రమ డైరెక్టర్ కిరణ్ దివి మంత్రికి వెల్లడించారు. సీఎస్ఆర్ నిధులను ఇప్పటికే ఖర్చు చేస్తున్నామని, ముఖ్యమంత్రి, మంత్రి ఆదేశాల ప్రకారం గుడ్ ఫెయిత్ కింద మరింత సాయమందించేందుకు సిద్ధమన్నారు. 75 శాతం స్థానికులకే ఉద్యోగాలిస్తామన్నారు. నిరసన వ్యక్తం చేసిన రైతులు, మత్స్యకారులపైన పెట్టిన కేసులు ఉపసంహరించుకుంటామని కిరణ్ దివి వెల్లడించారు.

### జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా

# మెగా రక్తదాన శిబిరం

**- బ్రోచర్ ను విడుదల చేసిన కె కె రాజు**



సీతమ్మధార : ఈ నెల 21 న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు ఆధ్వర్యంలో ఈ నెల 21 తేదీన మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన బ్రోచర్ ను శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో గల కార్పొరేటర్ అభ్యర్థులు, వార్డు అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

### అవంతీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో
## హెచ్‌సిఎల్ పూల్ క్యాంపస్ డ్రైవ్‌కి 151మంది విద్యార్థులు ఎంపిక



భీమునిపట్నం : తగరపువలస అవంతీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఈ నెల 17, 18 న హెచ్‌సిఎల్ పూల్ క్యాంపస్ డ్రైవ్ కి 1081 మంది పాల్గొనగా రాత పరీక్ష నిర్వహించిన తరువాత అందులో 151మంది విద్యార్థులకు ఇంటర్వ్యూ నిర్వహించి వారిని ఎంపిక చేశారు.

ఇందులో అవంతీ, లెండి, రఘు గాయత్రీ తదితర కాలేజ్ ల నుంచి పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఎన్.వి.గణేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇంగ్లీష్ భాష పరిజ్ఞానం కంప్యూటర్ అవగాహన ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సెక్రటరీ డాక్టర్ ప్రియాంక, మేనేజింగ్ డైరెక్టర్ ఐ.శ్రవణ్ కుమార్, హెచ్‌సిఎల్ కంపెనీకి ఎంపిక అయిన విద్యార్థులకు అవంతీ విద్యా సంస్థల ఛైర్మన్ పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అభినందనలు తెలియ జేశారు.

# తెలుగుదేశం పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తాం

- గంటా శ్రీనివాస్ సారధలో పార్టీకి పూర్వవైభవం
- రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో పసుపు జెండా రెపరెపలు
- 54వ వార్డు టీడీపీ అధ్యక్షుడిగా ఎన్నికైన కార్తీక్ కుట్టా



విశాఖ సిటీ: ఐదు దశాబ్దాల చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తూ పార్టీఆదేశాలకు అనుగుణంగా కష్టపడి పనిచేస్తామని 54 వ వార్డు టిడిపి అధ్యక్షుడిగా ఎన్నికైన కార్తీక్ కుట్టా తెలియజేశారు.

మాజీ మంత్రి ,విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు నియోజకవర్గ పరిధిలో గల 54వ వార్డు కమిటీ ఎన్నిక జరిగినది. వార్డు అధ్యక్షునిగా కుట్టా కార్తిక్ మరియు కార్యదర్శి గా ఉప్పాడ శేఖర్ లు నియమితులయ్యారు. వార్డు కమిటీ సభ్యులు అందరూ శాసనసభ్యులు గంటా శ్రీనివాస్ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ కుట్టా మాట్లాడుతూ విజయానికి మారుపేరైన మాజీ మంత్రి, ప్రస్తుత ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

సారథ్యంలో పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తూ తెలుగుదేశం పార్టీ కి నగరంలో పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తామని కార్తీక్ కుట్టా హామీ ఇచ్చారు. ఇదే స్ఫూర్తితో మరింతగా కష్టపడి వార్డు నలుమూలలా పర్యటనలు చేసి ప్రజా సమస్యలు తెలుసుకుని ప్రజలకు సేవ చేస్తామన్నారు. రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో గెలుపే పరమావధిగా పార్టీ అభివృద్ధికి కష్టించి పని చేస్తామని కార్తీక్ కుట్టా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి విజయ్ బాబు , కమిటీ ఎన్నికల అధికారి కశిరెడ్డి దామోదర రావు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులను పరిశీలించిన డిఈ



అచ్యుతాపురం : మండలంలో దోసూరు ప్రాధమిక పాఠశాలలో జరగుతున్న నాడు నేడు పనులను డిఈ వీరభద్రరావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు నేడు పనులలో నాణ్యత పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ నాయుడు తదితరులు ఉన్నారు.

## బ్యాంకర్లు నవరత్నాలు వేగవంతం చేయాలి

### ఐటీడీఏ పీఓ డా.వెంకటేశ్వర్

పాడేరు : ఏజెన్సీలో వివిధ బ్యాంకుల వద్ద పెండింగ్ ఉన్న జగనన్న తోడు, వైయస్సార్ చేయూత, వైఎస్సార్ భీమా సంబంధించిన దరఖాస్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. శనివారం ఐటిడిఎ కార్యాలయం నుంచి ఐటిడిఎ పిఓ డా.వెంకటేశ్వర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగులో ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలని, బ్యాంకు అధికారులతో చర్చించి పనులు పూర్తి చేయాలని సూచించారు. పాడేరులో 114, చింతపల్లి 9, కొయ్యూరు 181, జి కె వీధిలో 226, పెదబయలు 188, ముంచంగిపుట్టు 576, హుకుంపేట 1177, జి.మాడుగుల 455,అరుకువెలి 976, అనంతగిరి 13, మొత్తం 4559 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని,వాటిని అధిక ప్రాధాన్యత ఇచ్చి రేపు సాయంత్రం లోగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదును జమ చేయాలన్నారు. బ్యాంకు సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడిన పిఓ బ్యాంకు అధికారులతో ఫోన్లో మాట్లాడి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎంపిడివోలు బ్యాంకు అధికారులు. మాట్లాడి పనులు పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిడి మురళి తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ ప్రజలు గర్వించదగ్గ ప్రధాని మన ప్రధాని మోడీ



విశాఖపట్నం : భారతదేశ ప్రజలు గర్వించదగ్గ ప్రధాని మన ప్రధాని మోడీ అని బిజెపి కిసాన్మోర్చా రాష్ట్ర కార్యదర్శి కెవిరమణ అన్నారు. ఇంతకు ముందు చూసిన ప్రధానులలో అర్ధ రాత్రి చట్టాలు తెచ్చిన వాళ్ళని చూసాం, పార్టీ అధినేత్రి చేతిలో కీలుబొమ్మలాగ ఆడిన ప్రధాని ని చూసాం, కానీ ఇప్పుడు మన ప్రియతమ ప్రధాని రైతులతో, మాట్లాడినప్పుడు వినమ్రంగా చేతులు జోడించి నమస్కరించి చట్టాలను అర్థం చేసు- కోండి, వక్ర భాష్యం చెప్పిన విపక్షాల మాటలు నమ్మొద్దు అని రైతుల ముందు తలవంచి వివరించడానికి ఎప్పుడు సిద్ధమే అని అనేది అని ఆయన లోని భారతీయత -వినమ్రత - రైతుల ఆదాయం 2022 కి రెట్టింపు అవ్వాలనే తపన, అలాగే కొత్త టెకనాలిజితో ఎన్నో దేశాలు పరుగులు పెడుతుంటే ఇంకా మన దేశ రైతులు గత 70 సంవత్సరాలనుండి విసిగి - వేసారి వున్నారని మన ప్రధాని ఆవేదన అని కెవిరమణ అన్నారు. ఇప్పుడు కొత్తగ తెచ్చిన వ్యవసాయ చట్టాలు అర్ధరాత్రి ఎమర్జెన్సీ లాగ తెచ్చినవి కావని, ఎంతోమంది మేధావులు ఎప్పోట "నుంచో డిమాండ్ చేస్తున్నవి అని - నాకు పేరు అవసరం లేదని, క్రెడిట్ అంతా మీరే తీసుకొని అబద్దాలు చెప్ప కుండా రైతులు బాగుపడే విధంగా మద్దతు ఇవ్వండి అని విపక్షాలను వినమ్రంగా కోరడం నిజంగా హర్శనీయం అని కెవిరమణ కొనియాడారు.

## ఈనెల 21న భీమిలి పాస్టర్లు క్రిస్మస్

భీమునిపట్నం : భీమిలి పాస్టర్లు ఫెలోషిప్ ఆధ్వర్యములో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనముగా జరపుకుంటున్నట్లు బి పీ ఎఫ్ ఎస్ అధ్యక్షులు డా. డిజేఎమ్ కుమార్ కాటన్ కార్యదర్శులు పిఎం జాకబ్ సంతోష్ పాల్ పీఎస్ ప్రసాద్ తెలిపారు.

ఈ కార్యక్రమములో ప్రసంగీకులుగా మధురవాడ హొసన్నా చర్చ్ సేవకులు డా ఎన్ డేవిడ్ రాజు ముఖ్య అతిథులుగా విజయనగరం జివిపి సితం ఛైర్మన్ డా ఎం.శశిభూసన్ శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఛైర్మన్ డా శ్రీరామ మూర్తి, టిడిపి నాయకులు కోరాడ రాజబాబు, వైసీపీ నాయకులు అక్రమాన మంగతాజు అడ్వకేట్ పీ ఏ నాయుడు పాల్గొంటారని తెలిపారు.

కార్యక్రమంలో పాటలు స్కిట్స్ బహుమతులు వుంటాయని తెలిపారు.


# రైతు ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్ర

### నూతన వ్యవసాయ చట్టాల రద్దుకు వామపక్షాలు దీక్ష




విశాఖపట్నం : నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా రైతాంగం చేస్తున్న ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయ డానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని, రైతులకు విఘాతం కలిగించే చట్టాలను రద్దు చేయాలని రోడ్లెక్కి ఆందోళన చేస్తుంటే వారి ఉద్యమ పంథాపై లేని పోనీ ఆరోపణలు గుపిస్తూ వారు నిజమైన రైతులు కాదు... పైడ్ ఆర్టిస్టులంటూ బీజేపీ నాయకత్వం పేర్కొనడం చూస్తే వీరి పాలన ఏవిదంగా ఉందొ అర్థమౌతుందని దీక్షలో పాల్గొన్న వామపక్ష నాయకులు ఆరోపించారు. నూతన వ్యవసాయ చట్టాలు రద్దు చేయాలని ఢిల్లీ రైతులకు మద్దతుగా శనివారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఢిల్లీలో రైతులు చేస్తున్న ఆందోళనకు దేశం యావత్తు మద్దతు ప్రకటిస్తోందని, దీన్ని జీర్ణించుకోలేక బీజేపీ ప్రభుత్వం లేనిపోని ఆరోపణలను గుపిస్తూ ఉద్యమ పంథాను పక్కదారి పట్టించేవిదంగా వ్యవహారించడం దుర్మార్గం అన్నారు. కార్పొరేట్ వర్గాల అభ్యున్నతికి ఉపయోగపడేలా ఉన్న వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని గత 23 రోజులుగా ఆందోళన చేస్తుంటే కేంద్ర ప్రభుత్వానికి చలనం లేకపోవడం విచారకరమన్నారు. ఈ నెల 22 వ తేదీన ఢిల్లీలో రైతు మహా ప్రదర్శన జరుగుతోందని నేతలు పేర్కొన్నారు. రాష్ట్రంలో కూడా దశల వారిగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి ఎమ్ పైడిరాజు,సీపీఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ కె ఎస్ వి కుమార్, సీపీఐ ఎమ్ ఎల్ (ఎమ్.డి) జిల్లా, నగర కార్యదర్శులు ఎమ్.లక్ష్మీ, వై కొండయ్య, సీపీఐ (ఎమ్ ఎల్) జిల్లా కార్యదర్శి గణేష్ పాండా, ఎంసీపీఐ (యూ) నాయకులు కె శంకర్ రావు, సీపీఐ నగర సహాయ కార్యదర్శి ఎస్ కె రెహమాన్, నాయకులు, ప్రజా సంఘాల నేతలు వామనమూర్తి, కసిరెడ్డి సత్యనారాయణ,పి చంద్రశేఖర్,బొట్ట ఈశ్వరమ్మ, సంబమూర్తి, రాంబాబు, బేగం, మన్మధరావు, పడాల గోవింద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నాయకులు మృతి



భీమునిపట్నం : టీడీపీ సీనియర్ నాయ కులు, భీమిలి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ అప్పికొండ సూరిబాబు (76) మృతి తీరని లోటనీ టీడీపీ రాష్ట్ర కార్య దర్శి, గంటా నూకరాజు అన్నారు. అప్పికొండ సూరి బాబు మృతి చెందిన విషయం తెలుసుకున్న భీమిలి, తగరపువలస డివిజన్ టీడీపీ నాయకులు సూరిబాబు ఇంటికి చేరుకున్నారు. అనంతరం భౌతిక దేహంపై పూల మాలలు, పార్టీ జెండా వేసి నివాళులు అర్పించారు. అనంతరం గంటా నూకరాజుమాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఎంతో క్రమశిక్షణ గల కార్యకర్త గా ప్రస్తానం మొదలుపెట్టి అనతి కాలంలోనే భీమిలి మున్సిపాలిటీ కౌన్సిలర్ గా 19వ వార్డు నుండి గెలిచి ప్రజలకు ఎంతో సేవచేశారని అన్నారు. ఇలాంటి నాయకుడు మరణించడం తెలుగుదేశం పార్టీకి తీరని లోటనీ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాడు అప్పలనాయుడు, చురకల రమణ, బి.నీల కంఠం, పిట్టా సురేష్, దేవుళ్ళు, కాసరపు నాగరాజు, కనకల అప్పలనాయుడు, మారోజు సంజీవకుమార్, గండిబోయిన పోలిరాజు, దాసరి వెంకటేష్, కొక్కిరి అప్పన్న, సంకురుభుక్త జోగా రావు, రాజగిరి రమణ, తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుని 'కోటి తులసి పూజ' లో పాల్గొన్న రావాడ చిరంజీవి రావు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో లోక కళ్యాణార్ధము,రాష్ట్రం అంతయూ సస్యశ్యామలంగా ఉండుటకు గాను మరియు పాడి పంటల అభివృద్ధి, సకల సౌభాగ్యాలు సమకూరు నిమిత్తం శ్రీ స్వామివారి సన్నిధిలో "కోటి తులసి పూజ" కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం కోటి తులసి పుజ కొరకు విరాళమును ఇచ్చిన డోనర్ రావాడ.చిరంజీవి రావు కుటుంబ సమేతముగా శ్రీ స్వామివారి కోటి తులసి పూజ లో పాల్గొన్నారు.వీరికి దేవస్థానం ఈవో త్రినాధరావు శ్రీ స్వామివారి ప్రసాదమును అందజేశారు.ఈ కార్యక్రమంలో పిఆర్వో కొండలరావు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర టైగర్ ద్రోణంరాజు సత్యనారాయణకు ఘన నివాళులు



మధురవాడ : మహా విశాఖ ఉత్తరాంధ్ర టైగర్ మాజీ రాజ్యసభ సభ్యులు ద్రోణంరాజు సత్యనారాయణ 88వ జయంతి సందర్భంగా మధురవాడ చంద్రంపాలెం కృష్ణానగర్ లేఅవుట్ లో ద్రోణంరాజు కళ్యాణ మండపం లో ఉన్న విగ్రహానికి వైఎస్ఆర్సీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ప్రముఖులు మాట్లాడుతూ... గతంలో ద్రోణంరాజు సత్యనారాయణ జిల్లా పరిషత్ ఛైర్మన్ గా, పార్లమెంటు సభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు మధురవాడ ప్రాంతం అభివృద్ధి చేయడానికి ఎంతగానో కృషి చేసారని కొనయాడారు.

ఈ కార్యక్రమంలో పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా సూరిబాబు, పోతిన పైడిరాజు, పిళ్లా కృష్ణంనాయుడు, పిళ్లా లక్ష్మణ, పిళ్లా వెంకటరమణ, పీస రామారావు, పి.వి.రమణమూర్తి, పిళ్లా అప్పన్న, పిళ్లా పోతురాజు,బొల్లు అప్పారావు, పిళ్లా రామారావు, దుక్క వరం, పోతిన కనకారావు, పి.రాము పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ఆధార్‌తో గోప్యతకు భంగమా?

వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారంలో 'స్లాట్ బుకింగ్'తో సహా రిజిస్ట్రేషన్ల సమయంలో ఆధార్ కార్డు అడగడం సరైంది కాదని, వెంటనే దీన్ని ఆపాలని హైకోర్టు సూచించింది. ఆధార్ కార్డు సమస్య తేలే దాకా వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్‌తో సహా, పీటీఐఎన్ నెంబర్ కోసం దరఖాస్తులో కూడా ఆధార్ అడగవద్దని తెలిపింది. దీంతోవ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరోసారి నిలిచిపోయింది. ఆధార్‌పై కోర్టుల తీర్పులు కొత్తవి కావు. గత పదేండ్లుగా ఆధార్‌పై ప్రజల అభ్యంతరాల మీద హైకోర్టులతో సహా సుప్రీంకోర్టు వరకు అనేక తీర్పులు వచ్చాయి. పాలనా వ్యవహారాల్లో, ఆర్థిక వ్యవహారాల్లో ఆధార్‌ను తప్పనిసరి చేస్తున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టులు కొట్టివేశాయి. కానీ, ఆ తర్వాత ప్రభుత్వాలు చేసిన విజ్ఞప్తి మేరకు సంక్షేమ పథకాల అమలులో ఆధార్‌నుఅనుమతిస్తూ సుప్రీం మరో తీర్పునిచ్చింది. రకరకాల వ్యవహారాల్లో ఆధార్ వాడటాన్ని ఐచ్ఛికంగా మాత్రమే భావించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సారాంశం.

ఆధార్ అనుసంధానాన్ని కొందరు ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ఆలోచించాలి. మొదట 2004లో ఏర్పడిన యూపీఏ ప్రభుత్వంలో ఈ ఆధార్ ప్రస్తావన వచ్చింది. (అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ వ్యతిరేకించింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తున్నది) రెండవ సారి అధికారంలోకి వచ్చిన యూపీఏ ప్రభుత్వంలో 2010 నుంచి ఆధార్ జారీచేయడం మొదలైంది. దేశ పౌరులకు రకరకాల గుర్తింపుకార్డుల వల్ల ఇబ్బందులు వస్తున్నాయని, దేశంలో ప్రతి మనిషికి ఒక యూనిక్ ఐడెంటిటీ నెంబర్ ఉండాలని ప్రభుత్వం భావించింది. ఇందులో తప్పు లేదు. అభివృద్ధి చెందిన దేశాల్లో దేశ పౌరసత్వంతో పాటు ఇలాంటి గుర్తింపు కార్డులున్నాయి. ఈ క్రమంలోనే ఆధార్ విషయమై దేశంలో పెద్ద చర్చ జరిగింది. ఆ తర్వాత వీటి జారీ మొదలైంది. కానీ ఈ ఆధార్ వల్ల తమ గోప్యతకు భంగం కలుగుతుందని కొందరు కోర్టుకెక్కారు. కోర్టులు కూడా వారిని సమర్థిస్తూ ఆధార్ కార్డు జారీ నిలిపివేయకుండా, వాడకాన్ని నిషేధించింది. ఇది మరో సమస్యకు దారితీసింది.

దేశంలో సంక్షేమ పథకాల్లో లీకేజీలు చాలా ఉన్నాయి. చాలామంది ఒకరికి బదులు మరొకరు ఈ సంక్షేమ పథకాల లబ్ధి పొందుతున్నారని సుప్రీంకోర్టు ముందు ప్రభుత్వం వాదించింది. ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)లో అనర్హులు చాలామంది ఆహారధాన్యాలు తీసుకుంటున్నారని ప్రభు త్వం లెక్కలతో సహా నిరూపించింది. అలాగే చాలామంది అనర్హులు, బినామీలు దేశవ్యాప్తంగా రకరకాల పింఛన్లు పొం దుతున్నారని కూడా ప్రభుత్వం వెల్లడించింది. దీంతో ఇలాంటి సంక్షేమ పథకాలకు తప్పనిసరిగా ఆధార్ అనుసం ధానానికి సుప్రీంకోర్టు అనుమతించింది. కానీ ఆ తర్వాత సెల్‌ఫోన్, సిమ్‌కార్డు తీసుకోవడానికి, బ్యాంకు అకౌంట్ తెరవడానికి ఆధార్ అవసరం లేదని తీర్పునిచ్చింది.

ఆధార్ పొందడానికి వ్యక్తి నివసిస్తున్న చిరునామాకు సంబంధించిన ఏదైనా ఒక రుజువు అడుగుతున్నారు. అలాగే ఐరిస్ టెక్నాలజీని అనుసరించి వ్యక్తి కనుపాపల ఫొటోలు సేకరిస్తున్నారు. ఆ తర్వాత మామూలు ఫొటో జత చేస్తూ ఒక యూనిక్ నెంబర్‌తో ఆధార్‌కార్డులు జారీ చేస్తున్నారు. ఆధార్‌కార్డులో ఇంతకుమించి వివరాలేమీ తీసుకోవడం లేదు. రోజువారీ ప్రభుత్వంతో అవసరం ఉన్న పేదలు ఇతర అల్పాదాయ వర్గాలు ఈ ఆధార్ గురించి ప్రశ్నించలేదు. దేశంలో అందరికంటే ముందే ఈ వర్గాల వారు చేంతాడంత లైన్లో నిలబడి ఆధార్ తీసుకున్నారు. కానీ దేశం లో ఉన్న కొందరు మేధావులు, టెక్నాలజీ తెలిసినవారు, ఆస్తిపరులు, ఆ ఆస్తులను ప్రభుత్వాలకు తెలియకుండా దాచి పెట్టుకున్నవారు కొత్త ప్రశ్నలు లేవనెత్తారు. ఇది మా వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తుందనేది వారి వాదన.

కోర్టులు వీరి వాదన ఆధారంగా ఆధార్ ఉనికికే ముప్పు వాటిల్లే తీర్పునిచ్చాయి. ముఖ్యంగా ఆధార్‌ను ప్రభుత్వం ఎక్కడెక్కడ అడుగుతుందో పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. దేశవ్యాప్తంగా అన్ని సంక్షేమ పథకాలకు ఆధార్ వివరాలడుగుతున్నారు. దీనివల్ల ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాల్లో ఒకే వ్యక్తి లేక ఒకే కుటుంబం రెండుసార్లు లబ్ధి పొందలేదు. కానీ సెల్‌ఫోన్‌లో సిమ్‌కార్డ్ తీసుకోవడానికి, అలాగే బ్యాంకు ఖాతా తెరవడానికి ఆధార్ అవసరం లేదన్నది. దేశంలో వంద కోట్ల మందికి పైగానే సెల్‌ఫోన్ వాడుతున్నారు. వీరిలో తీవ్రవాదులు, సంఘ విద్రోహులు కూడా ఉంటారు. వారి వివరాలు తీసుకోకుండా సెల్‌ఫోన్ ఎవరికి పడితే వారికి ఇవ్వడం వల్ల తీవ్రవాదంతో పాటు, వైట్‌కాలర్ నేరాలు పెరుగుతున్నాయి. నేర విచారణ సంస్థలు వారిని గుర్తించడం కష్టంగా ఉంటున్నది. కానీ కోర్టులు తీర్పు నిచ్చాయి కాబట్టి ఎవరు పడితే వారు సిమ్‌కార్డులు పొందుతున్నారు. ఇష్టమైనన్ని సిమ్‌కార్డులు తీసుకుంటున్నారు. అలాగే బ్యాంకుల్లో ఖాతా తెరవడానికి కూడా ఆధార్ అవసరం లేనందువల్ల అక్కడా ఇలాంటి పరిస్థితి ఉన్నది.

## ప్రాథమికోన్నత పాఠశాలగా ఉన్నతికారించవలసింది

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల పరిరక్షణ కమిటీ చైర్మన్ : చైతన్య




శ్రీకాకుళం విద్యావిభాగం: శ్రీకాకుళం పట్టణంలో మంగు వారి తోట లో ఉన్న ప్రాథమిక పాఠశాలను, ప్రాథమికోన్నత పాఠశాల గా ఉన్నతికారించ వలసిందిగా పాఠశాలలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ముక్త కంఠంతో కోరుతున్నారు. దీనికి కారణం ఈ ప్రాథమిక పాఠశాలలో సుమారుగా ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకూ సుమారుగా 200 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు, అయితే గతంలో ఈ పాఠశాలను ప్రాథమికోన్నత పాఠశాల గా కొనసాగింది, ఆ తర్వాత కొన్ని కారణాల వలన ఈ పాఠశాలను ప్రాథమిక పాఠశాల గా కుదించారు, అయితే విద్యాహక్కు చట్ట ప్రకారం ఈ పాఠశాలకు ప్రాథమికోన్నత పాఠశాల గా ఉన్నతి కరిగించవచ్చు, కారణం ఈ పాఠశాలలో బడుగు బలహీన వర్గాలు , ఆర్థికంగా వెనుకబడ్డ విద్యార్థులు, దళితులు , వారి యొక్క పిల్లలు ఈ పాఠశాలల్లో చదువుతున్నారు, ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు పై తరగతులు అయినా 6, 7, 8, 9, 10 ఉన్నత పాఠశాలలో చదవాలంటే సుమారుగా 2 కిలోమీటర్ల దూరం ప్రయాణించవలసి వస్తుంది, ఎంత దూరం ప్రయాణించవలసి న విద్యార్థులు ఈ రోజు బడికి వెళ్లాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని ఉంది, ఈ పాఠశాలలో సుమారుగా 8 తరగతి భవనాలు ఉన్నాయి, నీటి వసతి సదుపాయం, అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, క్రీడా స్థలము కలవు, ఇప్పటికైనా దీనిపై శ్రీకాకుళం జిల్లా కలెక్టర్, విద్యాశాఖ చైర్మన్ జె నివాస్ ,మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ నల్లనయ్యా, జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారిని బి చంద్రకళ, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి. వెంకటరమణ ,మండల విద్యాశాఖ అధికారి జీ కృష్ణారావు ఈ పాఠశాల పై సమగ్ర దృష్టి పెట్టి పాఠశాలను ప్రాథమికోన్నత పాఠశాల గా గుర్తించవలసి ఉంది గా విద్యార్థులు, విద్యార్థులు యొక్క తల్లిదండ్రులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## సబిరా బేగంకు విశాఖలో ఘనస్వాగతం

### ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లింలు




విశాఖపట్నం : విజయ వాడలో జరిగిన బీసీ సంక్రాంతి వేడుక రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్ష రాలతో నిలిచి పోతుందని ఏపీ బీసీ షేక్ వెల్ఫేర్ డేవేలెప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సబిరా బేగం తెలిపారు. ఊపిరి ఉన్నంత వరకు జగన్ వెంటే ఉంటానని ఆమె స్పష్టం చేశా రు. ప్రమాణ స్వీకారం చేసి విశాఖ నగరానికి విచ్చేసిన సబిరా బేగంకు ముస్లిం మైనారిటీ లు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అల్లా దయ, భగవంతుడి ఆశీస్సులతో రాష్టానికి బీసీ షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేశానని తెలిపారు. తనను ఆదరించిన ప్రజలందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస.జగన్‌మో హన్‌రెడ్డి ముస్లిం మైనార్టీలకు అత్యంత ప్రాధాన్యత కల్పించారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బీసీలకి పెద్ద పీట వేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారన్నారు. వైఎస.రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర ద్వారా రాష్టానికి సువర్ణ పరిపాలన అందిస్తే వైఎస.జగన్ పాదయాత్ర ద్వారా మరో చరిత్ర సృష్టించారన్నారు. మహిళాభ్యుదయంలో మన ముఖ్యమంత్రి మరో చరిత్రకు శ్రీకారం చుట్టారని బీసీ కార్పొరేషన్లో అత్యధిక శాతం మహిళలే ఉండటం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తనకు ఇచ్చిన భాధ్యతను తప్పకుండా సంపూర్ణంగా నెరవేరుస్తానని పేర్కొన్నారు. ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిపై దృష్టి సారిస్తారన్నారు. ఉపాధి ఉద్యోగాల కల్పనపై దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నిషాని గౌస్ ఈ పాక్ ప్రెసిడెంట్ ఎమ్. రజాక్, తార మసీదు కమిటీ మరియు యూత్ మెంబెర్స్ , స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## సనపల కు అభినందనల వెల్లువ

### - కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్ కు ఘన స్వాగతం



విశాఖపట్నం : విజయవాడ ఇందిర మున్సిపల్ స్టేడియంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ గా నియమితులైన సనపల రవీంద్ర భరత్ ప్రమాణ స్వీకారం చేసి తిరిగి విశాఖ వచ్చిన సందర్భంగా ఆయన అభిమానులు అధిక సంఖ్యలో హాజరు అయ్యి స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు.

బడుగు బలహీనవర్గాలకు చెందిన వారి అభివృద్ధి కోసం కృషి చేయాలని ప్రజా సేవలో మరింతగా రాణించాలని పలువురు హర్షతిరేఖలు వ్యక్తం చేశారు.

## సమయం కవి

### కష్ట నష్టాలు

కష్ట నష్టాలెదురైనప్పుడు
నిరాశా నిస్పృహల్లో కొట్టుమిట్టాడడం
వైరాగ్య ధోరణి నవలంబించడం అవివేకం
సమస్యల సుడి గుండం నుండి
బయట పడేందుకు ఆశావహ ధృక్పధం తో ,
ఆత్మ విశ్వాసాన్ని కూడ గట్టుకొని
ముందడుగు వేస్తే విజయ ప్రాప్తం తధ్యం
ఎంతవారలకైనా కష్టాలు అనివార్యం
కష్టాలెదురవని జీవితం ఉప్పులేని కూర వంటిది
కష్టాలను చిరునవ్వుతో భరించే
సహన శక్తి అలవర్చుకోవడం అత్యావశ్యకం
జీవితమంతా కష్టాలెదురైనా
వాటినధిగమించి విజయం సాధించిన
హరిశ్చంద్రుడు, గౌతమ బుద్ధుడు వంటి
మహనీయులు మనకు స్ఫూర్తిదాయకం

...రచయిత
సి.ప్రతాప్

## పంచాంగం


| మాసం : మార్గశిర; తిథి : షష్ఠి సా.5.30; శతభిషం రా.12.00; ఉ.వ.6.28ల 8.08. | ఆదివారం 20-12-2020 |
|---|---|

**మేషం** : కోర్టు వ్యవహారాలలో ప్లీడర్లు చికాకులను ఎదుర్కొంటారు. ప్రభుత్వ సంస్థలలోనివారు మార్పులకై చేయు ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉద్యోగస్తులకు సమస్యలు తలెత్తినా తెలివితేటలతో పరిష్కరించగలుగుతారు. మీ సంతానం, పెద్దల ఆరోగ్యంలో మెలకువ అవసరం. ఐరన్, సిమెంట్, కలప, వ్యాపారస్తులకు అనుకూలం. **వృషభం** : ఏజెంట్లకు, బ్రోకర్లకు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు మిశ్రమ ఫలితం. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. గత స్మృతులు జ్ఞప్తికి వస్తాయి. బ్యాంకింగ్ అధికారులతో సంభాషించేటప్పుడు జాగ్రత్త వహించండి. ఉద్యోగస్తులు అధికారులతో సంభాషించేటప్పుడు మెలకువ అవసరం. నూతన వ్యాపారాలకు శ్రీకారం చుట్టగలరు. **మిథునం** : కోర్టు వ్యవహారాలలో చికాకులను ఎదుర్కొంటారు. నూతనంగా పరిచయమైన వ్యక్తులపట్ల మెలకువ అవసరం. దంపతుల మధ్య కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. వృత్తి, ఉద్యోగాలందు ఉన్నవారికి ఆదాయం బాగుంటుంది. మీ ప్రియతముల పట్ల, ముఖ్యులపట్ల శ్రద్ధ పెరుగుతుంది. **కర్కాటకం** : రాజకీయాలలోని వారు ఆచి తూచి వ్యవహరించాల్సి ఉంటుంది. వాహనాలు, విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు సంభవం. కష్ట సమయంలో బంధువులు అండగా నిలుస్తారు. ప్రముఖులతో చర్చలు జరపుతారు. స్త్రీలు అపరిచిత వ్యక్తులపట్ల మెలకువ అవసరం. ఆలయాలను సందర్శిస్తారు. **సింహం** : ఉద్యోగస్తులకు బాధ్యతలు అధికం అవుతాయి. రావలసిన ధనం కొంత ముందు వెనుకలుగానైనా అందుతుంది. వాహనం ఇతరులకు ఇచ్చి ఇబ్బందులను ఎదుర్కొంటారు. సంఘంలో మీ కీర్తి, ప్రతిష్టలు ఇనుమడిస్తాయని చెప్పవచ్చు. వైద్యులకు మెలకువ అవసరం. బంధుమిత్రుల రాకపోకలు పెరుగుతాయి. **కన్య** : కాంట్రాక్టర్లకు సదవకాశాలు లభించినా ఆర్థిక ఒత్తిడి ఎదుర్కొనక తప్పదు. మీ సంతానం మొండి వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. ఉద్యోగస్తులు అధికారులతో సంభాషించేటప్పుడు మెలకువ అవసరం. నూతన వ్యాపారాలకు శ్రీకారం చుట్టండి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. నిరుద్యోగులు సదవకాశాలను జారవిడచుకుంటారు. **తుల** : స్త్రీలకు ఆరోగ్యంలో చికాకులు తలెత్తినగానీ నెమ్మదిగా సమసిపోతాయి. హామీలు ఉండుట మంచిది కాదని గమనించండి. స్పెక్యులేషన్ చేయువారికి నూతన ఆలో చనలు స్ఫురిస్తాయి. ఆడిటర్లకు గుర్తింపు, రాణింపు లభిస్తుంది. హోటల్, తినుబండారాల వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. **వృశ్చికం** : బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారంలో మెలకువ వహించండి. ఇతరుల ఆంతరంగిక విషయాలలో జోక్యం చేసుకోకండి. శత్రువులపై విజయం సాధిస్తారు. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృపి ్తకరంగా సాగుతాయి. తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదుర్కోక తప్పదు. **ధనుస్సు** :రాజకీయాలలోని వారికి స్నేహ బృందాలు అధికమవుతాయి. సోదరీ, సోదరుల మధ్య చిన్న అభిప్రాయ బేధాలు తలెత్తవచ్చు. రుణ ప్రయత్నాలు వాయిదా పడతాయి. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రముఖులతో సంప్రదింపులు జరపుతారు. మధ్యవర్తిత్వంవల్ల ఇబ్బంది పడతారు. ఖర్చులు అధికం. **మకరం** : ప్రింటింగ్, స్టేషనరీ రంగాలపట్ల ఏకాగ్రత వహిస్తారు. కాంట్రాక్టర్లకు ఊహించని సమస్యలు తలెత్తినా పరిష్కరించుకో గలుగుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొన్నప్పటికీ ఏకాగ్రత వహించలేరు. క్రయ, విక్రయ రంగాలలోని వారికి శ్రమకు తగిన ప్రతిఫలం దక్కుతుంది. తొందరపడి వాగ్దానాలు చేసి సమస్యలను తెచ్చుకోకండి. **కుంభం** : దంపతుల మధ్య కలహాలు తలెత్తుతాయి. కోర్టు వ్యవహారాలు పరిష్కార దిశగా నడుస్తాయి. మీ సంతానం కోసం ధనం అధికంగా వ్యయం చేస్తారు. బంధుమిత్రులతో కలిసి ఆలయాలను సందర్శిస్తారు. కొబ్బరి, పండ్లు, పూలు, చల్లని పానీయ వ్యాపారులకు లాభ దాయకంగా ఉంటుంది. **మీనం** :నిరుద్యోగులకు ఇంటర్వ్యూలలో మెలకువ అవసరం. క్రయ విక్రయ రంగాల లోని వారికి శ్రమకు తగిన ప్రతిఫలం దక్కుతుంది. తలపెట్టిన పనిలో సఫలీ కృతులు కాగలరు. దూర ప్రాంతాలకై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. నిత్యావసర వస్తు స్టాకిస్టులకు సంతృప్తి కానవస్తుంది. పాత వ్యవహారాలు పరిష్కార మార్గంలో నడుస్తాయి.

# రాజసం ఉట్టిపడే రాతి నిర్మాణాలు

## సంకీర్తన

త్రికుటేశ్వరాలయం



సూర్యాపేటకు తొమ్మిది కిలోమీటర్ల దూరంలో ఉన్న పిల్లలమర్రిలో కాకతీయుల కాలంలో జీవం పోసుకున్న దేవాలయాలు, శిల్పకళా సంపద.. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తున్నాయి. బౌద్ధ మతానికి సంబంధించిన ప్రతిమలను, జీవిత ఘట్టాలను, జ్ఞానోదయ చిత్రాలతోపాటు శాంతి చిహ్నాలు తదితర సన్నివేశాలు, ఆరామ కుడ్యాలపై ఎంతో అద్భుతంగా చెక్కబడ్డాయి. బౌద్ధ శిల్పకళలో సహజ సుందర దృశ్యాలకు, పశు పక్షాదులకు కూడా స్థానం లభించింది. అయితే మత ప్రచారానికి తోడ్పడే విధంగా అది రూపాంతరం చెందింది. ఉత్తర దక్షిణ శిల్పకళా సంస్కృతుల సమ్మేళనంతో కొత్త తరహా శిల్పకళను ఇక్కడ ప్రవేశపెట్టిన ఘనత కాకతీయులకే దక్కింది. క్రీ.శ.1000 నుంచి 1324 వరకు కాకతీయరాజులు ఆంధ్రదేశాన్ని పరిపాలించారు. ఇదే కాలంలో వారి సామంతులుగా, మాండలికులుగా నల్లగొండను పాలించిన రేచర్ల వంశస్థులు ఈ తరహా శిల్పాలను ఆదరించారు. వీటిలో భాగంగానే పిల్లలమర్రి, పెన్‌పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామాల్లో నిర్మించిన దేవాలయాలు శిల్పుల మేధాశక్తి, కళలకు ప్రతీకలుగా చెప్పవచ్చు. ఒకవైపు కాకతీయ సామ్రాజ్య సంరక్షణకు యుద్ధాలు చేస్తూనే మరోవైపు శిల్పకళను ప్రోత్సహించడం వారి బహుముఖ ప్రజ్ఞాపాటవాలకు నిదర్శనం. ఆనాటి శిలలపై నగ్న దృశ్యాలు, సౌందర్య కుసుమాలు తదితర దర్పణంలాంటి చెక్కడాలు కళ్లను మైమరిపిస్తాయి.

**త్రికుటేశ్వరాలయం**

పిల్లలమర్రి గ్రామం ఉన్న త్రికుటేశ్వరాలయాన్ని కాకతీయుల రాజు అయిన రేచర్ల నామిరెడ్డి క్రీ.శ.1202లో నిర్మించారు. దుందుభి నామ సంవత్సరం చైత్రశుద్ధ ఏకాదశి శనివారం నాడు రాజు తన పేర నామేశ్వరలింగం ప్రతిష్ఠించి పూజాధికారులకు, దూపదీప నైవేద్యాలకు భూదానం ఇచ్చారు. ఈ విషయం వివరిస్తూ అక్కడ శాసనం కూడా రాయించారు. అదే ఆలయంలో మూడు శివాలయాలు ఏర్పాటు చేశారు. నామిరెడ్డి పేరు మీద నామేశ్వరాలయం మొదటిది కాగా, రాజు తన తల్లి పేరు మీద కాచేశ్వర, తండ్రి పేరున కామేశ్వర లింగాలను దేవాలయంలో ప్రతిష్ఠించాడని శాసనంలో ఉంది.

**దేవాలయాలతోపాటు పెద్దచెరువు**

పిల్లలమర్రిలో శిల్పకళా సంపద ఉట్టిపడే దేవాలయాలే కాదు.. త్రికుటేశ్వరాలయానికి అతి సమీపంలో పెద్ద చెరువు కూడా ఉంది. మూసీ నదిలో నీళ్లున్నంత కాలం ఆ చెరువులో జలకళ ఉట్టిపడుతుంది. **800 ఏళ్ల నాటి బావి**

ఎరుకేశ్వరాలయ ఆవరణలో 800 సంవత్సరాల క్రితం బేతిరెడ్డి భార్య ఎరుకసాని తాగునీటి కోసం తవ్వించిన బావి ఇప్పటికీ ఉంది. ఎంతటి వర్షాభావ పరిస్థితులు నెలకొని కరువు వచ్చినా ఆ బావిలో నీరు ఇంకిపోలేదని గ్రామస్తులు చెబుతున్నారు.

**త్రికుటాలయంలో ఆసక్తికరమైన నంది**

త్రికుటేశ్వరాలయంలో శివలింగాలను కాపాడేందుకు రేచర్ల నామిరెడ్డి నంది విగ్రహాన్ని చేశారు. ఆ నంది మూడు శివలింగాలను కాపాడుతున్నట్లు అనిపిస్తుంది. మూడింటిలో ఏ శివలింగం ముందు నిలబడి చూసినా నంది దాని వైపే చూస్తునట్లుగా కనిపిస్తుంది. అక్కడకు వచ్చే భక్తులు మూడు లింగాలను దర్శించుకొని వెళ్తుంటారు.


త్రికుటాలయంలో ప్రత్యేక నంది విగ్రహం

## ఏజెన్సీ లోని గ్రామీణ ప్రాంతాలలో వలసలు నివారించి
# ఎక్కువ సంఖ్య లో కూలీలకు పనులు కల్పించాలి



పాడేరు : ఏజెన్సీ లోని గ్రామీణ ప్రాంతాల లో వలసలు నివారించి ఎక్కువ సంఖ్య లో కూలీల కు పనులు కల్పించాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సలిజాముల వెంకటేశ్వర్ ఎన్ఆర్ జిస్ అధికారులను ఆదేశిం చారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డ లో జరిగిన ఉపాధి హామి ప్రజా వేదికలో ఆయన ప్రసంగించారు. ఈ సందంర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో కెల్ల ఉపాధి హామి పథకం మంచిదని దీని వలన కూలీలకు ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. గిరిజన ప్రాంతాల లో ఒక కుటుంబానికి 150 రోజులు పనులు కలిపించి ఒక్కొక్కరికి 230 రూ.లు ఇస్తున్నట్లు పి.ఒ. తెలిపారు. వ్యవసాయ పనులు లేని రోజులలో పనులు కల్పించుటకు మంచి పని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ఆర్జిఎస్ పథకం ప్రతిష్టా త్మకంగా చేపట్టిందని తెలిపారు. గిరిజన ప్రాంతాల లో మఖ్యంగా రోడ్లు వేయుట కాలువలు నిర్మించుట మొదలగు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. సామాజిక తనిఖీ లో ఎఫ్.టి.ఇలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామి పనులపై అవనీతికి తావు లేకుండా సక్రమంగా చేపట్టిన పనులు నిర్వహించాలని ప్రాజెక్ట్ అధికారి అన్నారు. ఊరు బాగుపడే పనులు చేపట్టాలని ఉపాధి హామి సిబ్బందికి పి.ఒ.సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడిషనల్ పి.డి వి.రాధాకృష్ణ, డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అధికారిణి జి.చంద్రకళ, హెచ్.ఆర్ డి.నరేష్, ఎంపిడిఓ కె.నరసింగరావు పాడేరు మండలం ఉపాధి హామి సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల గదిని ప్రారంభించిన ఏఎస్పీ

మాకవరపాలెం : మండల కేంద్రమైన మాకవరపాలెం పోలీస్‌స్టేషన్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక గదిని నర్సీపట్నం ఏఎస్పీ తుహిన్‌సిన్హా శనివారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతానికి మండలంలో ఆరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను మాకవరపాలెం పోలీస్ స్టేషన్‌తో అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు దోహదపడ తాయన్నారు. నేరాలు చేసి తప్పించుకున్న నింది తులను సీసీ కెమెరాల ద్వారా పట్టుకున్న సంఘ టనలు ఎన్నో ఉన్నాయన్నారు. ముఖ్యంగా దొంగ తనాల నివారణకు సిసి కెమెరాలు ఉపయోగపడతా యన్నారు. వ్యాపారస్తులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సిఐ లక్ష్మణమూర్తి, మాకవరపాలెం ఎస్సై కరక రాము పాల్గొన్నారు.



గదిని ప్రారంభిస్తున్న ఏఎస్పీ

## ఘనంగా ప్రముఖ రచయిత
# నంది అవార్డు గ్రహీత సంఘమేశ్వరరావు ప్రథమ వర్ధంతి



గాజువాక : ప్రముఖ రచయిత, నంది అవార్డు గ్రహీత సంఘ మేశ్వరరావు ప్రథమ వర్ధంతి నడుపూరు రామాలయం వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వురు ప్రముఖులు విచ్చేసి సంఘ మేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సంఘమేశ్వరరావు సమాజాభివృద్ధికి ఎంతో సేవ చేశారని, సేవా కార్యక్రమాల్లో కూడా ముందుం డేవారని అన్నారు. ఆయన లేని లోటు తీరనిది అని పేర్కొంటూ సంతాపం తెలిపారు.

అనంతరం మాతృశ్రీ కళా నికేతన్ రాజా, పెదగంట్యాడ ఫ్రెండ్స్ సర్కిల్ సహకారంతో 60మంది కళా కారులను సత్కరించారు.

కార్య క్రమంలో వైసీపీ గాజువాక ఇన్ ఛార్జీ తిప్పల దేవన్ రెడ్డి, ఇంటక్ జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్, సీఐలు టి.లక్ష్మి, కె.పైడపునాయుడు, మంత్రి శంకర్ నారాయణ, గంధం శ్రీనివాసరావు, చిక్కా సత్యనారాయణ, మోహన్‌రావు పట్నాయక్, ఎస్ఎం బాబాయి, లాఫింగ్ క్లబ్ రంగా రావు, గుండు మురళీ, సత్తి పండు, బెల్లాల నాగేశ్వరరావు, కులుకూరి మంగరాజు, ఎం.అప్పలకొండ, వరహాలు, పిఎస్ఎన్.రెడ్డి, సత్యనారాయణ, మునలయ్య తదితరులు పాల్గొన్నారు.

# జోగుంపేటలో రైతు రుణాల పునరుద్ధరణ కార్యక్రమం




గొలుగొండ : మండలంలో జోగుంపేట గ్రామంలో స్టేట్‌బ్యాంక్ వారి ఆధ్వర్యంలో రైతురుణాల పునరుద్ధరణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజిఎం ఫణికొండలరావు మాట్లాడుతూ రైతులంతా స్టేట్ బ్యాంకు వారు అందించే రుణాలు పొంది సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. అలాగే దీర్ఘకాలిక రుణాలు ఉన్న వారు సింగిల్ సెటిల్‌మెంట్‌లు ఇచ్చినట్లు అయితే వడ్డీ రాయితీ కల్పిసా ్తమన్నారు. అలాగే అర్హులైన రైతులు తమను సంప్రదిస్తే రుణాలు చేస్తా నన్నారు. స్టేట్ బ్యాంకు రుణా లను సద్వినియోగం చేసు కోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ బ్రాంచ్ మేనేజర్ దశరద్, చీఫ్ మేనేజర్ హరిశ్చంద్ర రావు, సాహు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలుతో జీవితం నాశనం

**పరవాడ సిఐ ఉమామహేశ్వరరావు**

పరవాడ : మాదకద్రవ్యాలుతో జీవితము సర్వ నాశనము అవుతుంది అని పరవాడ సర్కిల్ ఇన్స్ ఇస్పెక్టర్ ఉమా మహేశ్వరరావు అన్నారు. మాదక ద్రవ్యాల వ్యతిరేకవారోత్సవాల్లో బాగంగా జివిఎమ్ సి 79వ వార్డు లంకెలపాలెం జంక్షన్ లో మాదకద్రవ్యాల వలన జరిగే అనర్దాలు పై మోటార్ వాహన డ్రైవర్లుకు,యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ మాదకద్రవ్యాల వినియోగం, రవాణా చేయడము అత్యంత ప్రమాదకర మన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందిమరియు అటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.




# సమగ్ర భూసర్వేతో భూసమస్యల పరిష్కారం



మాట్లాడుతున్న సర్వేయర్ గోవిందరాజు

మాకవరపాలెం : సమగ్ర భూ సర్వేతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని మండల సర్వేయర్ గోవిందరాజు రైతులకు తెలిపారు. శనివారం మాకవరపాలెం సచివాలయంలో భూ సర్వేపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సర్వే ద్వారా గ్రామాల్లో ఎన్నో సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న భూమి వివాదాలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్వో కన్నయ్య, స్థానిక వైసీపీ నాయకులు సర్వం పాల్గొన్నారు.

# స్థానిక ఆంధ్రా బాప్టిస్ట్ చర్చ్‌లో మెగా ఐక్య క్రిస్మస్ వేడుకలు



ఐక్య క్రిస్మస్‌లో మాట్లాడుతున్న మంత్రి అవంతీ

భీమునిపట్నం : స్థానిక ఆంధ్రా బాప్టిస్ట్ చర్చ లో మెగా ఐక్య క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఈ కార్య క్రమంలో ఆంధ్రా బాప్టిస్ట్ చర్చి సంఘం అధ్యక్షుడు కె.ఆర్.ఎం. సుధాకర్ సంఘం సభ్యులు పి.ఎస్. చందు, ఆల్బర్ట్ సుద ర్శన్ విలియమ్ కెరీ, వైసిపి ఇన్‌ఛార్జ ముత్తంశెట్టి మహేష్, వైసిపి మూడు నాలుగు వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థులు మైలపల్లి భారతి షణ్ముఖ రావు, ఎస్ కరుణాకర్ రెడ్డి, డి.కొండబాబు, నాయకులు గుండాసు మదు నాయుడు, ఆర్.రామ సూరప్పడు, డి.దుర్గారెడ్డి, ప్రగడ చంటి, దింగి హరి కిరణ్ రెడ్డి, ఎస్ వంశీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయం సిబ్బందితో ఎపిడిఒ సమావేశం



పరవాడ : జగనన్న తోడు,వైఎస్సార్ భీమా, ప్రజా ఫిర్యాదుల పై సచి వాలయం సిబ్బంది తో స్దానిక ఏమ్ పిడిఒ హేమసుందర్ రావు సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎపిఒ సాయి మండలములో గల పంచాయితీ కార్య దర్శిలు సచివాలయం సిబ్బంది తథితర్లు పాల్గోన్నారు.

# క్రీస్తు ప్రేమ సందేశం ప్రపంచ మానవాళికి శిరోధార్యం

ములగాడ : యేసు క్రీస్తు అందించిన ప్రేమ సందేశం , కరుణా మార్గం ప్రపంచ మానవులందరికీ శిరోధార్యమని హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్, విశాఖ పైన ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ఆర్. రతన్ రాజ్ అన్నారు. స్థానిక మల్కాపురం లోని సెయింట్ ఆన్స్ కళాశాలలో శనివారం నిర్వహించిన క్రిస్టమస్ ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ యేసు క్రీస్తు చెప్పిన ఆదర్శాల అమలుకు , సామాజిక సేవకు, అంత క్రిస్టమస్ సందర్భంగా పునరంకితం కావాలని అన్నారు. క్రైస్తవ మిషనరీ సంస్థలు విద్యా, వైద్య రంగాలలో అందిస్తున్న సేవలను ప్రస్తుతించారు. సేవా కార్యక్రమాలకు చేయూత నివ్వడానికి హెచ్. పి. సి. ఎల్. ఎప్పుడు ముందుంటుందని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి , అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న హెచ్. పి. సి ఎల్ మేనేజర్ (పబ్లిక్ రిలేషన్స్) మేనేజర్ కె.వి.ఎల్. నరసింహం మాట్లాడుతూ -

క్రిస్టమస్ సందర్భంగా విద్యార్థినిలు అంత సేవా కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని, బాగా చదివి, ఉన్నత స్థితి లో స్థిరపడి , దేశ అభ్యున్నతికి కృషి చెయ్యాలని అన్నారు. సమావేశంలో కళాశాల కరస్పాండెంట్ సిస్టత్ గెసిల్ల మాట్లాడుతూ హెచ్. పి. సి.ఎల్. చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. వారు సెయింట్ ఆన్స్ సంస్థలకు అందిస్తున్న సహకారనికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశానికి అద్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో ముందున్న హెచ్. పి. సి. ఎల్. ప్రతినిదులను ఈ వేడుకలలో పాల్గొవడం ఆనందదాయకమన్నారు.

ఈ సమావేశంలో అద్యాపకులు, సిబ్బంది, విద్యార్థినిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు . సంబరాలలో బాగంగా విద్యార్థినులు చేసిన నృత్యలు, క్రీస్తు జనన నాటిక, ఆలపించిన గేయాలు , శాంతాక్లాజ్ చేసిన సందడి ఆహుతులను విశేషంగా ఆకర్షించాయి.



# జిఎన్ఎమ్ లను కొనసాగించాలి

## మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి



పాడేరు : విశాఖ ఏజెన్సీ లో పనిచేస్తున్న 110 మందిని ప్రభుత్వం కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ విశాఖ ఏజెన్సీలో కరోనా విజృంభిస్తున్న తరుణంలో 110 మంది జిఎన్ఎమ్ లు వైద్యం అందించే దాంట్లో వారు కీలక పాత్ర పోషించారని ఇప్పుడు వారిని ని తొలగించడం చాలా దుర్మార్గమన చర్య అని 110. మంది జి ఎన్ ఎమ్ లను కాదని 110 మంది కుటుంబాల జీవితాలు రోడ్డు మీద పడ్డాయని మానవతా దృక్పథంతో ఆలోచించి వారిని కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కరోనా ఉన్న సమయంలో వారు ప్రాణానికి లెక్క చేయకుండా కరోనా రోగులకు వైద్యం అందించడంలో ఎక్కడ వెనకడుగు వేయటం లేదు ఇప్పుడు వారిని రోడ్డుమీద తీసుకువచ్చి ధర్నాలు రాస్తారోకోలు చేయించడం ఎంత వరకు సమంజసమని మాజీ మంత్రి ప్రశ్నించారు. గిరిజన ప్రాంతంలో ఎన్ ఏమ్ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ ప్రభుత్వం భర్తీ చేయడంలో విఫలం అయిందని జిఎన్ఎమ్ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి జి ఎన్. ఎం లను కొనసాగించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో బాకూరు వెంకటరమణ. సాగర సుబ్బా రావు. టీఎన్ఎస్ఎఫ్ అరుకు పార్లమెంట్ అధ్యక్షులు టి సత్య నారాయణ. పాండురంగ స్వామి. శశిభూషణ్. శ్యామ్. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# యువత సక్రమమైన మార్గంలో నడవాలి

## నర్సీపట్నం రూరల్ సిఐ శ్రీనివాసరావు



గొలుగొండ : యువత సక్రమమైన మార్గంలో నడవాలని నర్సీపట్నం రూరల్ సిఐ శ్రీనివాసరావు అన్నారు. గొలుగొండ మండలం ఏటిగైరంపేట గ్రామంలో శనివారం గొలుగొండ ఎస్సై ధనుంజయ్‌నాయుడుతో కలిసి గ్రామంలో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ముఖ్యంగా ఈ గ్రామంలో కొంతమంది యువకులు చెడు మార్గంలోకి ఆకర్షితులవుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మంచి మార్గంలో నడుచుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో...

ఏఎస్సై దేముడు, సచివాలయ సిబ్బంది గ్రామ వాలం టరీ గ్రామ ప్రజలు పలువురు పాల్గొన్నారు.

### తాణాంలో అక్రమ మద్యం పట్టివేత
### నిందితుడుపై కేసునమోదురిమాండ్ కు తరిలింపు

పరవాడ : పరవాడ మండలము తాణాం గ్రామంలో అక్రమ మద్యం సీసాలను పరవాడ పోలీసులు పట్టుకున్నారు, స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారము పరవాడ మండలము తాణాంగ్రామంలో పి.వీరునాయుడు అక్రమ మద్యం అమ్మకాలు జరుపుతున్నారు అని పక్కా సమాచారముతో సబ్ ఇన్స్ పైక్టర్ రమేష్ తన సిబ్బందితో దాడిచేసి ఎనిమిదిక్వాటర్ బాటిల్స్ ను పట్టుకొని స్వాదీనము చేసుకున్నారు. నిందితుడుపై కేసు నమోదుచేసి రిమాండ్ కు తరిలించారు.

### ఫ్రాన్స్ బిజినెస్ స్కూల్‌లో నాతవరం యువతికి చోటు

నాతవరం : ఫ్రాన్స్ దేశంలోని ప్రఖ్యాత ఐఎన్ఎస్ఏడి బిజినెస్ స్కూల్లో విద్యాభ్యాసానికి నాతవరం గ్రామానికి చెందిన యర్రా రమ్య ఎంపికయ్యారు. ఈ సీటు సాధించేందుకు ఆమె ఏడాది పాటు ప్రపంచ స్థాయి పోటీ పరీక్షలను ఎదుర్కొన్నారు. ఆమె అక్కడ ఎంబిఎ చదువుతారు. ఐఐటీ ఖరగ్‌ఊర్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేసిన రమ్య బెంగుళూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో పలు కంపెనీలలో ఆరేళ్ల పాటు అసిస్టెంటు జనరల్ మేనేజర్‌గా పని చేశారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్వాసితులు ఉద్యోగ సమస్యలు పై పోరాటానికి తెలుగు యువత సిద్ధం

## - విశాఖ అర్బన్ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు మొల్లి పెంటిరాజు



గాజువాక : విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్వాసితులు ఉద్యోగ సమస్యలు పై పోరాటానికి తెలుగు యువత సిద్ధంగా ఉందని విశాఖ అర్బన్ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు మొల్లి పెంటి రాజు పేర్కొన్నారు. శనివారం నగరంలోని తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రులు హక్కు అనే నినాదం తో, 32 మంది ప్రాణ త్యాగాల తో సాధించుకున్న స్టీల్ ప్లాంట్ ఇప్పుడు విదేశ స్టీల్ ప్లాంట్ అవ్వటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాస్కో (దక్షిణ కొరియా ) కి కట్టబెట్టడానికి కి అనుకూలత చూపించడం దారుణమని మండి పడ్డారు. స్టీల్ ప్లాంట్ స్థాపించడానికి 32 వేల ఎకరాలు ఇచ్చిన నిర్వాసితులు ఇంటికొక ఉద్యోగం ఇస్తామని చెప్పి ఇప్పటికే హామీలనూ నెరవేర్చకుండా, పోస్కో అంటూ కొత్త కంపెనీకి, మిగిలిన భూములను పోస్కో కంపెనీ కి స్టీల్ యాజమాన్యం ఒప్పందం చేసుకోవడం దారుణమని, 9000 ఆర్ కార్డులు ఉన్న నిరోధ్యుగులు కు తక్షణమే స్పెషల్ రిక్రూట్మెంట్ పెట్టి ఉద్యోగాల వెంటనే ఇవ్వాలని, ముందుగా నిర్వాసితులు తో చర్చించి వారి అబిప్రాయాలు ని తెలుసుకొని నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. గంగవరం పోర్టు కు సుమారు 2,000 ఏకరాలు స్టీల్ ప్లాంట్ భూములు ఇచ్చి ఏ ఒక్క ఆర్ కార్డు నిర్వాసితులుకు ఉద్యోగ బరోసా కల్పించలేదని అవేదన వ్యక్తం చేసారు. ఇలా భూముల ప్రైవేట్ పరిశ్రమలు కు దారాదత్తం చేయడం సబబు కాదని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్టీల్ ప్లాంట్ పై చిత్తశుద్ధి ఉంటే సొంత గనులు కేటాయించాలని , ప్లాంట్ విస్తరణకు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని, ఉక్కు యాజమాన్యాన్ని తెలుగు యువత ఉపాధ్యక్షులు మొల్లి పెంటి రాజు డిమాండ్ చేశారు. లేని పక్షంలో, స్టీల్ ప్లాంట్ నిర్వాసితులు అందరితో కలిసి, పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని, నిర్వాసితుల సమస్య ను పార్లమెంట్ లో చర్చకు వచ్చేలా తెలుగుదేశం పార్టీ యం పిల తో మాట్లాడి ఈ సమస్య పై నిర్వాసితులకు న్యాయం చేసే వరకు, తమ ఆందోళన కొనసాగిస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో పల్లా పెంటారావు, పితాని రాజేష్, గుమ్మడి కళ్యాణ్, తాటికొండ సుదర్శన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత భూముల జాబితా సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోండి

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని

గుడివాడ : 22ఎ నిషేధిత భూముల జాబితా నుండి రిజిస్ట్రేషన్, పట్టా భూములను తొలగించేందుకు ఆయా భూముల యజమానులు జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) సూచించారు. శనివారం స్థానిక రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని చల్లపల్లి మండలం మంగళాపురానికి చెందిన అరుణ కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు చెందిన వ్యవసాయ భూమికి డాక్యుమెంట్స్ సక్రమంగానే ఉన్నాయన్నారు. అయితే రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరగడం లేదని, తనకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 2007వ సంవత్సరంలో సవరణ ద్వారా నిషేధిత భూముల జాబితా 22ఎను ప్రభుత్వం రూపొందించిందన్నారు. దీని ప్రకారం ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, షెడ్యూల్డ్, గిరిజన భూములను గిరిజనేతులు కొనడానికి వీలుండదన్నారు. ఆయా భూముల రిజిస్ట్రేషన్లు కూడా జరగవన్నారు. జిల్లా కలెక్టర్ లేదా ఆథరైజ్డ్ అధికారి పంపిన 22ఎ జాబితాలోని భూములకు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేయడం కుదరదన్నారు. కొన్నిచోట్ల పట్టా భూములు, వ్యవసాయ భూములు కూడా నిషేధిత భూముల జాబితాలో చేరాయన్నారు. అయితే 1917లో జరిగిన సర్వే సెటిల్‌మెంట్ ప్రకారం అప్పటి రికార్డులే రెవెన్యూశాఖకు ప్రామాణికమన్నారు. అయితే కాలాను గుణంగా భూమి స్వభావం మారుతూ వచ్చిం దన్నారు. 22ఎ జాబితాలో భూములకు, అడంగళ్‌కు పొంతన లేకుండా పోయిం దన్నారు. దీని వల్ల భూములను అమ్ముకునే వారు రిజిస్ట్రేషన్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. 22ఎ నిషేధిత భూముల జాబితా నుండి పట్టా భూములను తొలగించడానికి సంబంధజంచి హైకోర్టు తీర్పుతో పాటు ప్రభుత్వం జారీ చేసిన స్పష్టమైన జీవో కూడా ఉన్నాయన్నారు. నిషేధిత భూములు కాని పట్టా భూములను 22ఎలో చేర్చివుంటే సంబంధిత భూ యజమానులు జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వెంటనే ఆయా దరఖాస్తులను పరిశీలించి తగు ఉత్తర్వులను జారీ చేస్తారన్నారు. ఆ తర్వాత రాష్ట్రస్థాయిలో భూ పరిపాలనా ప్రధాన అధికారి, సర్వే సెటిల్‌మెంట్ అధికారి, రిటైర్డ్ జిల్లా జడ్జి స్థాయి అధికారితో ఏర్పాటైన కమిటీకి కూడా దరఖాస్తు చేసుకుంటే ఆయా వివరాలను పరిశీలించి పట్టా భూములను నిషేధిత భూముల జాబితా నుండి తొలగిస్తారన్నారు. అలాగే సివిల్ కోర్టులో టైటిల్ డిక్లరేషన్ సూట్ వేసి 22ఎ నిషేధిత భూముల జాబితా నుండి తొలగించేలా ఉత్తర్వులను పొందవచ్చని మంత్రి కొడాలి నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మల్లిపూడి శ్రీనివాస చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



**వ్యవసాయ భూమిని 22ఎ నిషేధిత భూముల జాబితా నుండి తొలగించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కొడాలి నానిని కోరుతున్న చల్లపల్లి మండలం మంగళాపురానికి చెందిన అరుణ**

# పోలీసు సేవలు నిస్వార్థంగా చేయాలి

## - ఉద్యోగులు తప్పు చేస్తే సామాన్యుల కన్నా శిక్ష కఠినంగా ఉంటుంది
## - పాడేరు డిఎస్పీ రాజ్‌కమల్



పాడేరు : మండల కేంద్రంలో గల స్థానిక కాఫీ గెస్ట్ హౌస్ లో గ్రామ మహిళ పోలీసులకు ఒక రోజు అవగాహన సదస్సును నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి పాడేరు డిఎస్పీ వి.బి.రాజ్ కమల్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు సేవలు నిస్వార్థంగా సేవలను అందించాలని, ఉగ్యోగులు తప్పులు చేస్తే సామాన్యుల కన్నా శిక్షలు కఠినంగా ఉంటాయన్నారు. విధుల, బాధ్యతలు సక్రమంగా నిర్వహిం చాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. 174 అనే నేచు రల్ డెత్ వీటిపై శిక్షణ, ప్రభుత్వ ప్రయోజనాలు సంబంధించి దిగువ స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు తీసుకురావా లన్నారు.దిశా యాప్, పోలీస్ అప్ క్రైమ్ సంబంధించిన విషయాలు అవగాహన చేసుకోవా లన్నారు. ప్రజా సమస్యల పట్ల నివృత్తి చేసుకుని పరిష్కరించాలన్నారు.

మహిళలు పట్ల జరుగు తున్న అన్యాయాలు, నేరాలను అరికట్టడానికి నూతనంగా వచ్చిన చట్టాలు, అసాంఘిక కార్యక్రమాలు నిలువరించడానికి కీలకపాత్ర ఉంటుందన్నారు. ఆహారాలు, సరుకులు కల్తీపై చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతలు పరి రక్షణ, సమస్యలు తలెత్తినప్పుడు మేజిస్ట్రేట్ ఆదే శాలు పాటించాలని సూచించారు.ఈ కార్య క్రమంలో సెమినార్ సీఐ రెవతమ్మ, సిఐ పైడాపునాయుడు,అడిషనల్ ఎఎస్పీ ప్రవీణ్ కుమార్,డిటిసి దిశా డిఎస్పీ హైమవతి, ఎస్ ఐ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి జోన్ లో సిఎంఓహెచ్ పర్యటన



భీమునిపట్నం : విశాఖ జీవీఎంసి భీమిలి జోన్ లో సీఎంఓ హెచ్‌కెయస్ఎల్వి. శాస్త్రి ఆకస్మిక తనఖి లో భాగంగా దెక్కటి పాలెంలో ప్రజలకు స్వ చ్ఛ సర్వే క్షణ 2021 గురించి ఇంటింటి చెత్త సేకరణ తడి పొడి ప్రమాదకరం చెత్త గురించి అవగాహనా కలిగించారు. అందరు అపార్ట్మెంట్ వాళ్ళకూడా మూడు బిన్స్ లొ తడి, పొడి, ప్రమాదకార చెత్త లు గా వేరు చేసి కచ్చితంగా ఇవ్వాలి అని చెప్పారు. అనంతరం నమ్మివానిపేట సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ పార్క్ కూడా సందర్శించారు. ఇందులో జోనల్ కమీ షనర్ వి హెచ్ గోవిందరావు, సానిటరీ ఇన్ స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు ,పారిశుధ్య కార్యదర్సులు మేస్త్రి లు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోండి

## ఆర్డీవో కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన




పెద్దాపురం : దేశానికి వెన్నెముక అయిన రైతు వెన్నెముక విరిగిపోయి తల్లడిల్లు తున్నారని, వర్షభావ పరిస్థితులు, ప్రకృతి వైపరిత్యాలు, ఇతర సమస్యలతో రైతుల సతమతం అవుతున్నారని అలాంటి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్దాపురం రెవిన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పెద్దాపురం మండలంలో తుఫాన్ కారణంగా రెండు సందర్భాలల్లో ఏలేరు వరద కారణంగా, అలాగే తుఫాన్ ల కారణంగా పంటలు నీట మునిగాయని, కానీ ఇప్పటి వరకూ పూర్తి స్థాయిలో రైతులకు నష్టపరిహారం అందలేదని తెలిపారు. అప్పులు చేసి పెట్టిన పెట్టుబడి రాక, అప్పులు తీర్చలేక రైతులు అనేక అవస్థలు పడాల్సి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం నుండి రావాల్సిన నష్టపరిహారాన్ని పూర్తి స్థాయిలో అందించాలని కోరారు. అలాగే నీట మునిగిన పంటల్లో దుంపతోటలకు ఎటువంటి నష్టపరిహారం అందించడం లేదని, దీనికి కూడా అప్పులు చేసి పంటలకు పెట్టుబడి పెట్టడం జరిగిందని అందువల్ల దుంపతోటలకు కూడా నష్టపరిహారం అందించాలని కోరుతున్నామని తెలిపారు. పెద్దాపురం చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో పందులు, కోతుల బెడద తీవ్రంగా ఉంది. వేసిన పంటలను చేతికి వచ్చే సరికి నాశనం చేసేస్తున్నాయి. వీటిని నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రైతులకు వ్యతిరేకంగా చేసిన చట్టాలను రద్దు చేయాలని డిల్లీలో ఆందోళ చేస్తున్న రైతులకు పెద్దాపురం మండలంగా రైతుసంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని, చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తాళ్ళూరి ప్రసాద్, దేవళ్ళ గోపాలం, గోకేడ మరిడియ్య, గనేడి రామానాయుడు, చీపురుపల్లి అచ్చన్న, గెడ్డం రాము, కొల్లి ప్రకాష్, కరక బాబ్జి, గడిగట్ల సత్తిబాబు పాల్గొన్నారు. సిఐటియు కమిటీ ఎన్.సూరిబాబు, సత్యానారాయణ మద్దతు తెలియజేశారు.

**మన పెద్దాపురం పట్టణ పరిధి లోని ఫైలేరియా, బోధవ్యాధిగ్రస్తులు అందరికీ ఉచతంగా కిట్స్ పంపిణీ కార్యక్రమం స్థానిక పాత గవర్న మెంట్ హాస్పిటల్, జాతీయ బోధ వ్యాధి నివారణ కేంద్రం, ఫైలేరియా యూనిట్ నందు ఇస్తున్నారు. కావున ఫైలేరియా, బోధవ్యాధి పేషంట్స్ అందరూ తమ ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తో పాత గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చి కిట్స్ తీసుకోండి.**

**కమిషనర్ పెద్దాపురం మునిసిపాలిటీ. హెల్త్ ఇన్స్పెక్టర్, ఎన్ఎఫ్‌సీపీ యూనిట్ పెద్దాపురం.**



# రైతుబజార్ లో ఆకస్మిక తనిఖీ



గోపాలపట్నం : గత వారం రోజుల నుండి నగరంలో గల రైతు బజార్లను అధికారులు తనిఖీ చేస్తున్నారు దీనిలో భాగంగా గోపాలపట్నం రైతుబజార్ ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు హార్టికల్చర్ ఆఫీసర్ రాధిక ఆధ్వర్యంలో అగ్రికల్చర్ ఆఫీసరు తులసి సివిల్ సప్లై డిటి సత్యవతి మార్కెటింగ్ శాఖ సిబ్బంది గణపతి బృందం రైతుల యొక్క వివరాలను వారు పండిస్తున్న పంటలు యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు.

రైతు కార్డు పై ఉన్న కూరగాయలు మాత్రమే అమ్మాలని అలా కాకుండా బయటి మార్కెట్ నుంచి కూర గాయలు తెచ్చి రైతుబజార్లో విక్రయించినట్లు అయితే తగిన చర్యలు తీసుకోక తప్పదని హార్టికల్చర్ ఆఫీసర్ రాధికా హెచ్చరించారు అలాగే డ్వాక్రా సభ్యులు విక్రయిస్తున్న కూరగాయల వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్రతి ఒక్కరూ గుర్తింపు కార్డు ధరించాలని అలాగే బయటి వ్యక్తులను స్టాల్స్ యందు ఉంచరాదని డ్వాక్రా గ్రూప్ సభ్యులు మాత్రమే స్టాల్ నిర్వహణలో భాగస్వాములై ఉండాలని తెలిపారు అలాగే వినియోగదారులకు నాణ్యమైన సరుకు అందించే విధంగా ఉండాలని డ్వాక్ర స్టాల్స్ నిర్వాహకులను ఆదేశించారు.

ఉదయం పదకొండు గంటల లోపు కూరగాయలను బయటి మార్కెట్ వ్యక్తులకు క్యాటరింగ్ మరియు హెూటళ్లకు అమ్మితే వారిపై తగిన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు గృహమిత్ర సూపర్ మార్కెట్ విశాఖ డైరీ పతాంజలి స్టాల్స్ యొక్క నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో రైతు బజార్ ఈవో వరలక్ష్మి అటెండర్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టకూటి కోసం సముద్రంపైన ఆధారపడి

# ఎన్నో కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి

### బీచ్ లాండింగ్ క్రాఫ్ట్ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు టీ.గురుమూర్తి



విశాఖపట్నం : తాతలు ముత్తాతలు కాలంనుంచి ఎన్నో రకాల వలలు, తెప్పలు, పడవలు, బోట్లుతో వేటసాగిస్తూ, పొట్టకూటి కోసం సముద్రంపైన ఆధారపడి ఎన్నో కుటుంబాలు జీవనం సాగిస్తు న్నాయని విశాఖ జిల్లా బీచ్ లాండింగ్ క్రాఫ్ట్ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు టీ.గురుమూర్తి తెలిపారు. శనివారం విశాఖ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పూర్వీకులు చెక్క తెప్పపైన వేటకి వెళ్లేవారని,తరువాత తరంవారు చెక్క పడవలు పైన వేటకి వెళ్లేవారని,తరువాత ఫైబర్ బోట్లు ఇంజన్లతో వేట సాగిస్తున్నామన్నారు.అలాగే వలలు, ఇసురు వలని, కొంటాలని, పెద్దవలసి, అలివి వల, డిస్కోవల, పూసలువల, కట్టలువల, సిల్క్ వల,చెంగువల, ఇరుగవల, జాంతాడు, పండువల, నరవవల, ఎర్రవల, రింగువల, ఇలా వల పేర్లుతో వేట చేస్తున్నామన్నారు.మత్స్యశాఖ యాక్ట్ 1995 అనుసందానముగా 1/4 ఇంచ్ మెస్ తో కూడిన వల వాడకూడదని ప్రభుత్వం జీ.వో.పాస్ చేసిందన్నారు.కొంతమంది వ్యక్తులు జాలారీపేట,పెదజాలారీ పేట, స్వంత ప్రయోజనాల కొరకు గతంలో రింగువల వేటాడ వద్దని బోట్లను అపారని, ఫిషరీస్ జె డి,కలెక్టరుఎమ్.ఎల్.ఎ లు వాసుపల్లి గణేష్ కుమార్,వెలగపూడి రామకృష్ణబాబు ల సమక్షంలో చర్చించి రింగు వల వేట చేసుకోమని చెప్పడం జరిగిందన్నారు.గత 3 సం?లు నుండి ఎటువంటి గొడవలు లేకుండా వేటసాగిస్తున్న మాకు రెండు వారాల క్రిందట నుండి అదే వ్యక్తులు గ్రామాల్లో రాజకీయ ప్రయోజనాల కొరకు, సొంత ప్రయోజనాల కొరకు మాతో గొడవలకు దిగి మా బోట్లును, తెప్పలను ఆపివేసారాణి ఆవేదన వ్యక్తం చేసారు.దీనివలన ఎన్నో కుటుంబాల రోడ్డునపడ్డాయన్నారు.15-12-2020 న 14 గ్రామాల మత్స్యకారులతో జె.డి. ఆఫీసు మీటింగ్ లో మా బోట్లు వేటకు వెళ్ళమని ఫిషరీస్ జె.డి.చెప్పారని,ఇప్పుడు రాజకీయ నాయకుడు ప్రమేయంతో బోట్లు రింగువలతో వేటకు వెళ్లవద్దని చెప్పారని గురుమూర్తి ఆగ్రహం వ్యక్తం చేసారు.కాలానుగుణంగా టి.ఎమ్పిఇంజనులతో,40 హైపవర్, 4 సిలిండర్తో సోనబోట్ల పెద్ద ఇంజన్లతో,మా రింగు వల చిన్న ఇంజన్లో వేట చేస్తున్నామన్నారు. మత్స్యశాఖ ఆదేశాలకు అనుగుణంగా ఏప్రిల్, మే, జూన్ నెలలలో వేట నిషేదించుతున్నామని తెలిపారు.వలలు 2 ఇంచులు,4 ఇంచు వలలు వాడుతున్నామని తెలిపారు.రింగు తగిలించిన వలను రింగు వల అంటారన్నారు.వలలపై సముద్రంపైన ఆధారపడి జీవనం సాగిస్తున్న అనేక సాంప్రదాయ మత్స్యకారుల ఆవేదన, ఆర్తనాదాలు ప్రభుత్వం,అధికారులు,రాజకీయనాయకులు,తోటి మత్స్యకారులు అర్థం చేసుకొని తమ జీవనాధారాన్ని కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని గురుమూర్తి కోరారు.ఈ సమావేశంలో పేర్ల మసేను,రామారావు,ప్రసాద్,భూలోకరావు తదితరులు పాల్గొని మత్స్యకారుల సాధక బాధలను వివరించారు.

# చెడు వ్యసనాలకు మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

### - దువ్వాడ సి ఐ లక్ష్మీ




గాజువాక : చెడు వ్యసనాలకు, మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, దేశాభివృద్ధి లో భాగస్వామ్యులు కావాలని - దువ్వాడ శాంతి భద్రతల సి ఐ లక్ష్మి సూచించారు. సౌత్ సబ్ డివిజన్ దువ్వాడ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఈనెల 15 నుండి 22 వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యాంటీ డ్రగ్ వారోత్సవాల్లో భాగంగా శనివారం నారాయణ కాలేజ్ లో అవగాహన సదస్సు,ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గా దువ్వాడ పోలీస్ స్టేషన్ సీఐ లక్ష్మి మాట్లాడుతూ యువతీ యువకులు చెడు వ్యసనాలకు మాదకద్రవ్యాలకు బానిసలవుతున్నారని, వీటి వలన వారి ఆరోగ్య స్థితి మానసిక స్థితి తీవ్రంగా దెబ్బ తినడం వలన వారు తీసుకునే నిర్ణయాలు తొందరపాటు చర్యలు వలన కుటుంబ సభ్యులకు తీవ్ర మనస్థాపానికి గురి చేయడమే కాకుండా వారి ఆరోగ్య స్థితిగతులు క్షీణిస్తున్నాయని హెచ్చరించారు. వీటిని దృష్టిలో పెట్టుకుని యువతీ యువకులు చెడు వ్యసనాలకు మాదకద్రవ్యాలకు చేరువు కాకుండా తల్లిదండ్రులు వీరిపై వీలైనంత సమయాన్ని కేటాయిస్తూ వారి దినచర్యలు నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలని కోరారు. అలాగే మాదక ద్రవ్యాలు సేవిస్తూ వాహనాలు నడపడం మరింత ప్రమాదకరంగా మారుతున్నాయని, వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని యువతీ యువకులు వారి యొక్క గమ్యాన్ని చేరే విధంగా ఉన్నత విద్యను అభ్యసించి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. దువ్వాడ ట్రాఫిక్ సీఐ ఈశ్వరరావు పలువురు ప్రముఖులు సిబ్బంది పాల్గోన్నారు.

# కరోనా రెండవ దశ... ప్రార్ధనా స్థలాల్లో జర భద్రం...



శ్రీకాకుళం : కరోనా రెండవ దశ వ్యాప్తి జరిగే అవకాశాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని వార్డు, గ్రామ సచివాలయాలు, అభివృద్ధి విభాగం జాయింట్ కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు అన్నారు. వివిధ మత పెద్దలతో ప్రార్ధనా స్థలాల వద్ద చేపట్టవలసిన చర్యలపై శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం జరిగింది. రాబోయే రెండు నెలల కాలంలో అత్యంత కీలకమని అన్నారు. ప్రార్ధనా మందిరాల్లో వ్యాప్తి కాకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. మత విశ్వాసాలు ముఖ్యమేనని, అదే సమయంలో ప్రాణాలు అతి ముఖ్యమని గుర్తించాలని ఆయన కోరారు. ప్రాణాలు ఉంటేనే మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టగలమని ఆయన అన్నారు. కరోనా వ్యాప్తి నివారణకు జిల్లా వాసులు బాగా సహకరించారని, రెండవ దశ ప్రబలకుండా మరింత సహకారాన్ని అందించాలని కోరారు. కొన్ని ఆలయాల్లో అధిక సంఖ్యలో భక్తులు హాజరు అవుతున్నారని అన్నారు. దానిని నివారించాలని ఆయన స్పష్టం చేసారు. కరోనా మార్గదర్శకాలు విధిగా పాటించాలని, మాస్కులు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని అన్నారు. శానిటైజర్లు ఉండాలని ఆయన స్పష్టం చేసారు. రెండవ దశ ఢిల్లీ వంటి ప్రాంతాల్లో తీవ్రంగా ఉన్న సంగతి గుర్తించాలని పిలుపునిచ్చారు. క్రిస్మస్, సంక్రాంతి తదితర పండగ సందర్భాల్లో అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ కరోనా వ్యాప్తి జిల్లాలో జరగకుండా సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. త్వరలో వాక్సిన్ వస్తుందని, మొదటగా ఆరోగ్య సిబ్బందికి, తరువాత కరోనా ఫ్రంట్ లైన్ వర్కర్లు - పోలీసులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులకు, అనంతరం 50 సంవత్సరాలు పైబడిన వారికి, ఇతర వ్యాధులతో బాధపడేవారికి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కరోనా వ్యాప్తి నివారణకు అన్ని చర్యలు చేపడతామని మత పెద్దలు తెలిపారు. ఈ సమావేశంలో దేవదాయ శాఖ సహాయ కమీషనర్ వి.హరి సూర్య ప్రకాష్, 15 సూత్రాల కార్యక్రమం సభ్యులు మహిబుల్లా ఖాన్, ప్రభుత్వ ఖాజీ అబ్దుల్ వహాబ్, వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ అబ్దుల్ షాహీద్ షేక్., మహమ్మద్ షానవాజ్, పి.కృపానందం తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారిత సాధన దిశగా ముఖ్యమంత్రి చర్యలు

### లెజిస్లేటివ్ అసెంబ్లీ కమిటీ చైర్మన్ మరియు పాలకొండ శాసన సభ్యులు విశ్వాసరాయి కళావతి

శ్రీకాకుళం : మహిళా సాధికారిత సాధన దిశగా ముఖ్యమంత్రి చర్యలు చేపడుతున్నారని లెజిస్లేటివ్ అసెంబ్లీ కమిటీ చైర్మన్ మరియు పాలకొండ శాసన సభ్యులు విశ్వాసరాయి కళావతి పేర్కొన్నారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మహిళలు, బాలికల సాధికారత -భద్రత, రక్షణపై అవగాహనా సదస్సు, మహిళా మార్చ్ ఏ100 రోజులు కార్యక్రమం జిల్లా కలెక్టర్ జె. నివాస్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి చైర్మన్ విశ్వాసరాయి కళావతి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళల సాధికారతకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి పాలనలో భగస్వామ్యం కావడం అదృష్టం అన్నారు. సి ఎం లక్ష్యాలు నెరవేర్చడానికి కలసి కట్టుగా పని చేయాలన్నారు. దేశానికే ఆదర్శంగా దిశ చట్టాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. లైంగిక హింసకు గురైన మహిళలకు, బాలికలకు అత్యవసర సేవలను అందించు నిమిత్తం యాప్ లను రూపొందించడం జరిగిందని తెలిపారు. మహిళా ఉద్యోగుల కోసం సఖి యాప్ ను, ఆటోలలో ప్రయాణ రక్షణ కోసం అభయ యాప్ ను, రూపొందించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా అత్యవసర సమయంలో టోల్ ఫ్రీ నెంబర్లు, పోలీసు %--% 100, చైల్డ్ లైన్ కోసం 1098, మహిళా హెల్ప్ లైన్ వన్ స్టాప్ సెంటర్ కోసం 181 నెంబరు, విదేశీ వ్యవహారాల ఫిర్యాదులు 18001022426 నెంబర్లకు ఫోన్ చేసి న్యాయం పొందే అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు. మహిళలు మరియు బాలికల రక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను మారు మూల ప్రాంతాల ప్రజలకు తెలియపరచవలసిన ఆవశ్యకత వుందన్నారు. ఈ వంద రోజుల మహిళా మార్చ్ కార్యక్రమం ద్వారా ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగించడం ముదావహమన్నారు. ట్రైబల్ ప్రాంతాల్లో సైతం మహిళల ఇబ్బందులు తొలగించి వారికీ న్యాయం చేయాలని, కార్యాలయాలలో వివక్ష తొలగాలని. గ్రామ/వార్డు సచివాలయాలలో మహిళల సమస్యలను తొలగించే చర్యలు చేపట్టడం ద్వారా ముఖ్యమంత్రి ఆశయాలు నెరవేరుతాయన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మెహన్ రెడ్డి మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేశారని తెలిపారు. ముఖ్య మంత్రి స్వయంగా కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారని, డిసెంబర్ 14 నుంచి మార్చి 8 వరకు వంద రోజుల నిర్వహణపై దిశ నిర్దేశం చేసారని తెలిపారు. విధుల నిర్వహణలో మహిళలు అత్యంత సమర్ధులని అన్నారు. ఆశా, ఎ ఎన్ ఎం., అంగన్వాడీ, స్టాఫ్ నర్స్ లు, డాక్టర్స్, వాలంటీర్స్, కరోనా నిరోధానికి అత్యంత కృషి చేసారని తెలిపారు. 70 శాతం మహిళలు మంచి సేవలను అందించడం పట్ల కలెక్టర్ ప్రశంసించారు.

సి ఎం. గ్రామాలలో సైతం మహిళ రక్షణ కోసం మహిళా పోలీసులను నియమించినట్లు చెప్పారు. వంద రోజుల కార్యక్రమం ద్వారా మహిళల హక్కులు, భద్రత, చట్టాలపై ల పై మహిళలకు అవగాహన కలిగించాలని అన్నారు. మగవారు, ,గ్రామ పెద్దలు కూడా పాల్గొనాలని అన్నారు. పోలీసులను సమన్వయ పరచుకుని మండల స్థాయి, గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. పాత పట్నం ఎం ఎల్ ఎ రెడ్డి శాంతి మాట్లాడుతూ, మహిళల పట్ల గౌరవం, మహిళలను పూజించే తత్వం మన సి. ఎం. కి వున్నాయన్నారు. మహిళా సాధికారిత, హక్కుల కల్పన పై ముఖ్యమంత్రి అను నిత్యం శ్రామిస్తున్నారన్నారు. దిశ చట్టం, అమ్మ ఒడి, మహిళలకు సి ఎం ఇచ్చిన ధైర్యం అన్నారు. 30 లక్షల ఇళ్ల పట్టాలు మహిళల పేరు మీదుగా ఇవ్వడం హర్షణీయమన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. మహళా మార్చ్, దిశ చట్టం ఫాంప్లెట్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జెసి కె.శ్రీనివాసులు, రాజాం ఎంఎల్ఎ కంబాల జోగులు, డిఎస్పి మహేంద్ర, డిఆర్డిఎ పిడి శాంతిశ్రీ, ఐసిడిఎస్ పి డి.జయదేవి,డిసిపి ఓ.రమణ, చైల్డ్ వెల్ఫేర్ సభ్యులు జ్యోతి, సత్యవాణి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం సంపూర్ణ పోషణ పథకం

శ్రీకాకుళం : మహిళలు, పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం సంపూర్ణ పోషణ పథకం కార్యక్రమమని జిల్లా కలెక్టర్ జె.నివాస్ పేర్కొన్నారు.

శని వారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఐసీడీఎ స్ సి డి పి ఓ లు, సూపర్ వైజర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంపూర్ణ పోషణ పథకం కార్యక్రమం జిల్లాలో 19 మండలాల్లో అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇది బృహత్తర కార్యక్రమం అని, జిల్లాకు ఇది ఒక వరమని అన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణీ ల కు పోషకహారం అందచేయడంలో అలసత్వం వహించ రాదన్నారు. పథకాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. ఎగ్స్, బియ్యం, రేషన్ నాణ్యతతో కూడినవే వుండాలన్నారు. 2021సం.లో మహిళలు, పిల్లలు ఆరోగ్యంగా ఉండాలన్నారు. మహిళలకు రక్త హీనత వుండరాదన్నారు. తక్కువ బరువున్న పిల్లలు పుట్టే పరిస్థితి వుండరాదన్నారు. సంపూర్ణ పోషణ పథకం ద్వారా అందరూ ఆరోగ్యకరంగా వుండాలని, అంగన్వాడీ కేంద్రాలు బాగా పని చేయాలని తెలిపారు. పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు బి.శాంతిశ్రీ, ఐసీడీస్ పీడీ జయ దేవి, సి డి పి ఓ. లు, సూపర్ వైజర్లు తదితరులు హాజరయినారు.

# రాష్ట్రంలో 2.62 లక్షల టిడ్కో గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నాం

**- గుడివాడలో 7,656 టిడ్కో ఇళ్ళ పంపిణీకి ఏర్పాట్లు - అర్బన్ లేఅవుట్‌లో 5వేల 300మందికి ఇళ్ళస్థలాలు**

**- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని**



టిడ్కో ఇళ్ళు, ఇళ్ళ పట్టాల పంపిణీ ఏర్పాట్లపై మున్సిపల్ కమిషనర్ పీజే సంపత్‌కుమార్‌తో సమీక్షిస్తున్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)

గుడివాడ : రాష్ట్రంలో 2.62లక్షల టిడ్కో గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్టు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) చెప్పారు. శనివారం స్థానిక రాజేంద్రనగర్లోని నివాసంలో టిడ్కో గృహాలు, ఇళ్ళపట్టాల పంపిణీకి సంబంధించి మున్సిపల్ కమిషనర్ పీజే సంపత్‌కుమార్‌తో సమీక్షించారు. టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన 30.75లక్షల ఇళ్ళపట్టాలను ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమాన్ని సీఎం జగన్మోహనరెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 3లక్షల 65వేల 987 ఇళ్ళస్థలాలపై కోర్టు కేసులు ఉన్నాయన్నారు. ఇళ్ళస్థలాల కోసం 68వేల 361 ఎకరాలను సేకరించడం జరిగిందన్నారు. ఈ భూముల విలువ రూ.23వేల 535కోట్లు ఉంటుందన్నారు. కోర్టు కేసుల కారణంగా ఇళ్ళస్థలాలు ఇవ్వలేకపోతున్న ప్రాంతాల్లో ఎంపికైన లబ్ధిదారులకు కేసులు పరిష్కారమైన వెంటనే పట్టా ఇస్తామన్నారు. 25వ తేదీన ఇళ్ళపట్టాల పంపిణీతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 15.6లక్షల ఇళ్ళనిర్మాణాన్ని ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలోని 175నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 8,914 ఇళ్ళ చొప్పున నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు. రెండవ దశలో 12.7లక్షల ఇళ్ళనిర్మాణాన్ని ప్రారంభించి వచ్చే మూడేళ్ళలో 28.3లక్షల ఇళ్ళనిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేసిందన్నారు. ప్రభుత్వం ఇచ్చే 300 చదరపు అడుగుల టిడ్కో గృహాలను రూ.1కే అందజేయడం జరుగుతుందన్నారు. 365, 430 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించే టిడ్కో ఇళ్ళకు సీఎం జగన్మోహనరెడ్డి రాయితీలను ప్రకటించారన్నారు. దీనివల్ల రూ.482కోట్ల ఖర్చును ప్రభుత్వం భరించనుందని తెలిపారు. ఇదిలా ఉండగా గుడివాడ నియోజకవర్గంలో 10వేల మంది పేదలకు ఇళ్ళస్థలాలివ్వాలని 2007వ సంవత్సరంలో గుడివాడ పట్టణం నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేశానన్నారు. వినతి పత్రం స్వీకరించిన అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి 2008లో గుడివాడ రూరల్ మండలం మల్లాయి పాలెం పరిధిలో 77ఎకరాల భూములను కొనుగోలు చేసి ఇచ్చారన్నారు. ఈ భూముల్లో 8,912 టిడ్కో ఇళ్ళను నిర్మిస్తు న్నామన్నారు. ఈ నెల 25న జరిగే పంపిణీలో 7,656మంది లబ్ధిదారులకు టిడ్కో గృహాలను అందజేస్తున్నామన్నారు. వీటితో పాటు అదే ప్రాంతంలో సేకరించిన 181 ఎకరాల భూముల్లో ఇళ్ళ స్థలాలను పేదలకు కేటాయిస్తు న్నామన్నారు. దీనిలో భాగంగా 5,300మంది లబ్ధిదారులకు ఇళ్ళ స్థలాలు అందనున్నాయని తెలి పారు. ఇళ్ళస్థలాల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగు తుందని, కొత్తగా దరఖాస్తు చేసు కున్న వారికి కూడా అర్హత ఉంటే 90రోజుల్లో మంజూరు చేస్తామని చెప్పారు. అర్హత ఉండి లబ్ధి దారుల జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందవద్దని, ఎంత మంది అర్హులున్నా వారందరికీ ఇళ్ళస్థలాలు ఇవ్వాలని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని మంత్రి కొడాలి నాని చెప్పారు.

# క్రీడలతో మానసికోల్లాసం



క్రికెట్ క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి ఈ పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. 20 రోజులు పాటు జరగనున్న ఈ పోటీల్లో 422 టీంలు పాల్గొంటాయని వెల్లడించారు. ప్రతి ఏడాది 'వైఎస్సార్ క్రికెట్ కప్' పోటీలు ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని విజయసాయిరెడ్డి తెలిపారు. వై ఎస్ ఆర్ క్రికెట్ కప్ టోర్నమెంట్ కార్యక్రమం యొక్క కార్యచరణ మరియు టీషర్ట్ లు ఆవిష్కరణ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు విజయ సాయి రెడ్డి ,రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ రావు ,విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ , ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ప్రసాద్ రెడ్డి ,పార్టీ నగర అధ్యక్షులు వంశీ కృష్ణ శ్రీనివాస్ , శాసనసభ్యులు, నియోజకవర్గ సమన్వయకర్తలు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# నివార్ డ్రగ్ పోస్టర్ విడుదల

- సీఎం జగన్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా బీచ్ రోడ్లో అవేర్నెస్ వాక్
- యువత డ్రగ్ మహమ్మారిని జయించాలి
- పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్




విశాఖపట్నం : యువత మాదకద్రవ్యాలను జయించి సన్మార్గంలో నడిచినప్పుడే భావిభారతావని మురిసిపోతుందని పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావు అన్నారు...రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 21న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను సేవాకార్యక్రమాల ద్వారా అత్యంత వైభవంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు జరుపుటకు ఏర్పాట్లు చేస్తున్నారు.. అందులో భాగంగా విశాఖలో కూడా అనేక సేవాకార్యక్రమాలు జరుపుతున్నారు.

ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి

చెరువు శరన్ కుమార్ రెడ్డి,విశాఖ తూర్పు నియోజకవర్గ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి పీలా ప్రేమ్ కిరణ్ జగదీష్ లు సంయుక్తంగా నివార్ డ్రగ్ పేరిట నిర్వహించే అవేర్నెస్ వాక్ కు సంభందించిన పోస్టర్ ను విడుదల చేసారు..ఈ సందర్భంగా మంత్రి అవంతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు సందర్భంగా యువతకు మంచి సందేశానిచ్చే నివార్ డ్రగ్ అవేర్నెస్ వాక్ చేయడం ద్వారా కొందరిలో అయినా మార్పు తీసుకురావచ్చని అదే సీఎం జగన్ కు మనమిచ్చే పెద్ద బహుమతి అని అన్నారు..అనంతరం వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను నగర వ్యాప్తంగా జరుపుతున్నామని అన్నారు..వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన జనరల్ సెక్రెటరీ చెరువు శరన్ కుమార్ రెడ్డి,విశాఖ తూర్పు నియోజకవర్గ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కిరణ్ జగదీష్ లు మాట్లాడుతూ 21 తేదీ ఉదయం 9 గంటలకు బీచ్ రోడ్, వైఎస్సార్ విగ్రహం నుండి నివార్ డ్రగ్ పేరిట అవగాహన వాక్ ,48 కేజీల కేక్ కట్టింగ్, పేదలకు చీరల పంపిణీ,అనాధ ఆశ్రమాల్లో సేవా కార్యక్రమాలను జరుపబోతున్నారని అన్నారు.

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం జగమ్మోహన్ పలు పథకాలను అమలులోకి తీసుకొచ్చారని, అలాంటి డైనమిక్ లీడర్ ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ఈ కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ ఎంవివి సత్యన్నారాయణ, గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి, మళ్ళా విజయప్రసాద్,ఇతర నాయకులు పాల్గొన్నారు..

# అప్పన్న క్యాలెండర్ ఆవిష్కరణ



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారిని రాష్ట్ర మంత్రి శ్రీ ము త్తం శెట్టి శ్రీనివాస్ శనివారం మధ్యాహ్నం దర్శనం చేసుకున్నారు. దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం చెప్పి దర్శనం అనంతరం ప్రసాదం అందజేశారు.

తదుపరి శ్రీ స్వామివారి 2021 సంవత్సర దేవస్థానం ముద్రించిన క్యాలెండర్ ను మంత్రి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు 98 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి ఎర్ర వరంబాబు తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# శబరిమల.. నేటినుంచి 5 వేల మంది భక్తులకు అనుమతి

తిరువనంతపురం : అయ్యప్ప భక్తులకు శుభవార్త.. ఈ నెల 20వ తేదీ నుంచి శబరిమలకు రోజుకు 5 వేల మంది భక్తులను అనుమతి ఇవ్వనున్నారు. కేరళ హైకోర్టు అనుమతి ఇవ్వడంతో భక్తులకు ఈ వెసులుబాటు కలిగింది. అయితే భక్తులు మాత్రం తప్పనిసరిగా కొవిడ్ నెగెటివ్ రిపోర్టు తీసుకువస్తేనే అయ్యప్ప దర్శనానికి అనుమతి ఇవ్వనున్నట్లు ఆలయ అధికారులు స్పష్టం చేశారు. ఆర్టీపీసీర్ రిపోర్టు తప్పనిసరి అని తేల్చిచెప్పారు. ప్రస్తుతం సోమవారం నుంచి శుక్రవారం వరకు రోజుకు 2 వేల మందిని, శని, ఆదివారాల్లో 3 వేల చొప్పున భక్తులను అనుమతిస్తున్నారు. వార్షిక మండల మకరవిళక్కు పూజకోసం దేవస్థానాన్ని నవంబర్ 15వ తేదీన సాయంత్రం తెరిచారు. ఈ పూజ రెండు నెలలపాటు కొనసాగనుంది.

# పరిస్థితులు చక్కబడ్డాకే స్థానిక ఎన్నికలు



విశాఖపట్నం : కరోనా పరిస్థితులు చక్కబడ్డాకే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. శనివారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ విశాఖకు పరిపాలన రాజధాని వచ్చి తీరుతుందన్నారు. ఎవరితో సంప్రదించాలో వారితో చర్చించి మూడు రాజధానులపై నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. కర్నూలులో హైకోర్టు పెట్టాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. చంద్రబాబు నాయుడు జీవితమే కుట్రలమయం అని ధ్వజమెత్తారు. పోలీస్ అధికారి కింద పడిపోతే వైఎస్సార్సీపీ కార్యకర్త సహాయం చేస్తే.. దాడి చేశారని చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పోలీసులు ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా చంద్రబాబు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమంపై మంత్రి సమీక్ష



విశాఖపట్నం :- నగర పరిధిలో పేదలకు సుమారు 24 వేల పై చిలుక టిడ్కో గృహాలను, 8 వేల పైన ఎల్.పి.సి. లను, లక్షన్నర పై చిలుక ఇండ్ల స్థలాల లబ్దిదారులకు లేఖల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల 25వ తేదీ నుండి జరగవలసి ఉన్నందున రాష్ట్ర పర్యాటక శాఖామాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు(అవంతి), జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన తో కలసి జివిఎంసి సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నగర పరిధిలో టిడ్కో గృహాలు, ఎల్.పి.సి.ల పంపిణీ స్థలాలు కేటాయించబోయే లబ్దిదారులకు లేఖలు పంపిణీకు సంబందించిన అన్ని చర్యలు చేపట్టమని తెలిపారు. టిడ్కో గృహాలుకు లాటరీ పద్ధతి ద్వారా లబ్దిదారులను ఎంపిక చేసి డాక్యుమెంటు కార్యక్రమాలు పూర్తిచేసి రిజిస్ట్రేషన్ కార్యక్రమాలు చేపడతామన్నారు. ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నియోజకవర్గం వారీగా చేపట్టాలని మంత్రి సూచించగా, ఈ నెల 27వ తేది నుండి వచ్చే నెల 5వ తేది వరకు కేటాయించిన తేదిలలో నగరపరిధిలో అన్ని నియోజిక వర్గాల వారీగా లబ్దిదారులకు కేటాయింపు ఉత్తర్వులు అందించేందుకు జోనల్ కమిషనర్ల ద్వారా తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ బదులిచ్చారు. టిడ్కో గృహాల నిమిత్తం లబ్ది దారులు ఇదివరకే అధిక మొత్తంలో చెల్లించిన లబ్దిదారుల వాటా సొమ్మును తిరిగి వారికి చెల్లించడానికి తగుచర్యలు తీసుకోమని, ప్రభుత్వం ఇప్పుడు సూచించిన విధంగా లబ్దిదారుల వాటా మొత్తాన్ని వసూలు చేయాలని మంత్రివర్యులు కమిషనర్ కు సూచించారు. ఆయా జోనల్ వారిగా లబ్దిదారుల వివరాలను, ఇండ్ల కేటాయింపు వివరాలను జోనల్ కమిషనర్లను అడిగి తెలుసుకున్నారు. శనివారం సాయంత్రంలోగా లాటరీ నిర్వహించి టిడ్కో గృహాల కేటాయింపులను లబ్దిదారులకు చేపట్టాలని సంబందిత జాబితాలను ఆయా జోనల్ కమిషనర్లకు డాక్యుమెంటేషన్ మరియు తదుపరి చర్యల తీసుకొనే నిమిత్తం అందించాలని కమిషనర్ పి.డి. (యు.సి.డి.) వై. శ్రీనివాసరావును ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో గాజువాక ఎం.ఎల్.ఏ. టి. నాగిరెడ్డి, దక్షిణ నియోజిక వర్గ ఎం.ఎల్.ఏ. వాసుపల్లి గణేష్ కుమార్, మత్స్య కార్పోరేషన్ చైర్మన్ కోలా గురువులు, నియోజిక వర్గ సమన్వయ కర్తలు మళ్ళ విజయప్రసాద్ ఇతర ప్రతినిధులు వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్, చింతలపూడి వెంకట రామయ్య, అక్రమాని వెంకటరావు తదితరులు పాల్గొనగా పి.డి.(యు.సి.డి.) వై. శ్రీనివాసరావు, టిడ్కో పర్యవేక్షక ఇంజినీరు, జోనల్ కమిషనర్లు, యు.సి.డి. సిబ్బంది, టిడ్కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాటలు రావట్లేదు : కోహ్లీ

ఇంటర్నెట్‌డెస్క్: అడిలైడ్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన తొలి డే/నైట్ టెస్టులో భారత్ ఘోరపరాజయాన్ని చవిచూసింది. ఎనిమిది వికెట్ల తేడాతో ఓటమిపాలై నాలుగు టెస్టు సిరీస్‌లో 0-1తో వెనుకంజలో నిలిచింది. అయితే టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 36 పరుగులకు పరిమితమై ఎవరూ కోరుకోని చెత్తరికార్డు నమోదు చేసింది. టెస్టు చరిత్రలో భారత్‌కు ఓ ఇన్నింగ్స్‌లో ఇదే అత్యల్ప స్కోరు. కాగా, ఆసీస్ చేతిలో ఓటమిపై స్పందించడానికి మాటలు రావట్లేదని భారత సారథి విరాట్ కోహ్లీ అన్నాడు.

"భావాన్ని వ్యక్తపరచడానికి మాటలు రావట్లేదు. 60 పరుగుల ఆధిక్యంతో మైదానంలోకి వచ్చిన మేం పేకమేడలా కుప్పకూలాం. రెండు రోజులు తీవ్రంగా శ్రమించి, జట్టు పటిష్ఠ స్థితిలో ఉన్నప్పుడు... ఓ గంట పేలవమైన ఆటతో దారుణమైన స్థితికి వెళ్లాం. అలాంటి దశలో విజయం సాధించడం అసాధ్యం. మేం మరింత తీవ్రతతో ఆడాల్సి ఉంది" అని కోహ్లీ అన్నాడు.

ఆస్ట్రేలియా బౌలర్లు తొలి ఇన్నింగ్స్‌లో మాదిరిగానే రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేశారని, కానీ బలహీనమైన ఆలోచన విధానం వల్లే వికెట్లు కోల్పోయామని కోహ్లీ అన్నాడు. "ఆ సమయంలో పరుగులు సాధించడం అసాధ్యం, బౌలర్లు ఆత్మవిశ్వాసంతో బంతులు వేస్తున్నారన్నట్లుగా ఆడుతున్నట్లు అనిపించింది. బ్యాటింగ్‌లో తీవ్రత లేకపోవడం, మంచి ప్రదేశాల్లో ఆసీస్ బౌలర్లు బౌలింగ్ చేయడంతో మా ప్రదర్శన ఇలా సాగింది" అని పేర్కొన్నాడు.

ఆస్ట్రేలియాతో జరిగే చివరి మూడు టెస్టులకు కోహ్లీ దూరమవుతున్న సంగతి తెలిసిందే. పితృత్వ సెలవులపై అతడు స్వదేశానికి తిరిగిరానున్నాడు. దీంతో టీమిండియా కెప్టెన్సీ బాధ్యతలు రహానె అందుకుంటాడు. అయితే మెల్‌బోర్న్ వేదికగా జరిగే రెండో టెస్టులో టీమిండియా బలంగా పుంజుకుంటుందని కోహ్లీ ఆశాభావం వ్యక్తంచేశాడు. జట్టుగా పోరాడితే మంచి ఫలితం వస్తుందని, భారత ఆటగాళ్లు తిరిగి గొప్పగా సత్తాచాటుతారని అన్నాడు. డిసెంబర్ 26 నుంచి మెల్‌బోర్న్ వేదికగా బాక్సింగ్‌డే టెస్టు ప్రారంభమవుతుంది.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com